# తెలంగాణ పాఠశాలల్లో విద్యార్థుల శ్రేయోభివృద్ధిని సమగ్ర రూపకల్పన మరియు పునరుద్ధరణాత్మక విధానాల ద్వారా సంస్థాగతీకరించడం

జనవరి 2026




పిల్లలతో ఉంచొకోబడిన అక్క పునరుద్ధరణ సమూహం యొక్క చిత్రం.

# తెలంగాణ పాఠశాలల్లో విద్యార్థుల శ్రేయోభివృద్ధిని సమగ్ర రూపకల్పన మరియు పునరుద్ధరణాత్మక విధానాల ద్వారా సంస్థాగతీకరించడం

జనవరి 2026

ఎన్‌ఫోల్డ్ ప్రోయాక్టివ్ హెల్త్ ట్రస్ట్ ద్వారా

enfold

మద్దతుతో

unicef for every child

సహకారంతో

The Metropolitan Institute

© ఎన్‌ఫోల్డ్ ప్రొయాక్టివ్ హెల్త్ ట్రస్ట్ 2026

**నిరాకరణ మరియు కాపీరైట్:** అన్ని హక్కులూ ప్రత్యేకించబడ్డాయి. ఈ నివేదికలో వ్యక్తీకరించబడిన విషయాలు, విశ్లేషణ, అభిప్రాయాలు మరియు సిఫార్సులు కేవలం రచయితల అభిప్రాయాలు మాత్రమే మరియు అవి తప్పనిసరిగా UNICEF అభిప్రాయాలను సూచించవు. ఈ పత్రాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా కోట్ చేయవచ్చు, పునరుత్పత్తి చేయవచ్చు లేదా అనువదించవచ్చు, ఎన్‌ఫోల్డ్ మరియు ది మెట్రోపాలిటన్ ఇన్‌స్టిట్యూట్‌కు తగిన రసీదులతో.
ఈ నివేదిక నుండి ఏదైనా ఇతర సమాచారాన్ని ఉపయోగించడం వల్ల కలిగే ఉపయోగం లేదా ఏవైనా పరిణామాలకు UNICEF ఏ విధంగానూ బాధ్యత వహించదు. ఈ నివేదిక ప్రజలకు సమాచారం అందించడం మరియు అవగాహన కల్పించడం కోసం మాత్రమే ఉన్నది మరియు వాణిజ్య ప్రయోజనాల కోసం విక్రయించకూడదు లేదా ఉపయోగించకూడదు.

**ఎన్‌ఫోల్డ్ ప్రొయాక్టివ్ హెల్త్ ట్రస్ట్**
నెం. 42, 3వ మెయిన్,
1వ క్రాస్, దొంలూరు 2వ దశ,
బెంగళూరు – 560071, భారతదేశం

+91 99000 94251

info@enfoldindia.org

**ఉల్లేఖించవలసిన విధంగా:** తెలంగాణ పాఠశాలల్లో విద్యార్థుల శ్రేయోభివృద్ధిని సమగ్ర రూపకల్పన మరియు పునరుద్ధరణాత్మక విధానాల ద్వారా సంస్థాగతీకరించడం (2026)

# విషయ సూచిక


| | |
|---|---|
| కృతజ్ఞత | 5 |
| పదకోశం | 7 |
| **కార్యనిర్వాహక సారాంశం** | **9** |
| **ప్రస్తావన** | **11** |
| **పరిశోధన విధానం** | **14** |
| **నేపథ్యం** | **15** |
| **సిఫార్సులు** | **21** |
| **అనుబంధం ఏ:** రాజ్యాంగ మరియు చట్టపరమైన రూపకల్పన (అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్ర విధానాలు) | 25 |
| **అనుబంధం బి:** ముఖ్య సమాచారదారుల నుంచి పొందిన అవగాహనలు | 31 |
| **అనుబంధం సి:** పాఠ్యప్రణాళిక విశ్లేషణ | 34 |

# కృతజ్ఞత

ఈ పాలసీ వివరణా పత్రము అనేక మంది వ్యక్తుల సమిష్టి కృషితో సాధ్యమైంది. దీని ఆలోచన రూపం నుండి పూర్తయ్యే వరకు వివిధ విధాలుగా సహకరించిన వారందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాము.

మొత్తం ప్రక్రియ అంతటా అందించిన అమూల్యమైన సహకారం మరియు మార్గనిర్దేశకానికి యూనిసెఫ్ హైదరాబాద్‌కు, మరియు పరిశోధన రూపకల్పన, విశ్లేషణ మరియు ఈ వివరణా పత్రము యొక్క  సహరచనలో చూపిన సహకారం మరియు నిబద్ధతకు ది మెట్రోపాలిటన్ ఇన్స్టిట్యూట్ (TMI)కు ఎన్‌ఫోల్డ్ ప్రోయాక్టివ్ హెల్త్ ట్రస్ట్, కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

తమ సమయం, అనుభవాలు, దృక్కోణాలను పంచుకున్న వివిధ వర్గాల భాగస్వాములకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి సహకారం ఈ కార్యమును మరింతగా సమృద్ధి చేసింది మరియు సిఫారసులు వాస్తవ జీవిత అనుభవాలు మరియు ప్రాయోగిక నైపుణ్యాలపై ఆధారపడేలా చేసింది. వీరిలో ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాలు, న్యాయ వర్గాలు, ఆరోగ్య రంగ నిపుణులు, అలాగే బాలల హక్కులు, లింగ సమానత్వం, లైంగికత విద్య, మరియు వ్యక్తిగత భద్రత వంటి రంగాల మధ్య పని చేసే ఇతరులు కూడా ఉన్నారు.

విశేషముగా: డా. ఆదిత్య గోయేంకా, IPS (ఉప నిర్దేశకులు , తరఫీదు, సర్దార్ వల్లభభాయి పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ); డా. హిమాబిందు (AHA అధ్యక్షురాలు); శ్రీమతి లీలావతి దేవి (జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారి, నంద్యాల జిల్లా); నీతికా విశ్వనాథ్ (స్క్వేర్ సర్కిల్ క్లినిక్); డా. పి.ఎం. నాయర్ (IPS రిటైర్డ్, టాటా చైర్ ప్రొఫెసర్, TISS); పరమితా బెనర్జీ (స్థాపకురాలు, DIKSHA); పూజా టపారియా (స్థాపకురాలు, అర్పణ); డా. రాజేష్ మేహతా (MO-CAH, ప్రపంచ ఆరోగ్య సంస్థ – దక్షిణ ఆసియా ప్రాంతం); రమ్యా ఆనంద్ (సహానాయకత్వం  TARSHI); డా. షైబ్యా సల్దాన (సహ స్థాపకులు, ఎన్‌ఫోల్డ్); షకీలా సింగ్ (ప్రొఫెసర్, క్వాజులు-నటాల్ విశ్వవిద్యాలయం, డర్బన్, దక్షిణ ఆఫ్రికా); శశాంక్ శేఖర్ (సుప్రీంకోర్టు న్యాయవాది, ఎన్‌జీఓ సంభవన); శిరీష్ (నిర్దేశకులు  ప్రయాస్ ) సోనాల్ (ప్రోగ్రామ్ ఆఫీసర్, SRHR, వైపీ ఫౌండేషన్); డా. సురేష్ బడా మఠ్ (సైకియాట్రీ ప్రొఫెసర్, నిమ్హాన్స్); మరియు ఎం.ఆర్. మమత (సభ్యులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ  - CWC) వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు.

కౌమార్య  లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య హక్కుల రంగంలో విశాల అనుభవం కలిగిన ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ఉద్యోగి, డా. వీ. చంద్ర మౌలి గారు ఈ వివరణా పత్రము విశ్వసనీయ పరిశోధన  మరియు వాస్తవాలపై ఆధారపడేలా మార్గనిర్దేశంచేశారు.

ఈ వివరణా పత్రమును  ఎన్ఫోల్డ్ ప్రివెన్షన్ టీమ్ నుండి సహ స్థాపకురాలు  డా. సంగీతా సక్సేనా మరియు సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ సంజనా, అలాగే ది మెట్రోపాలిటన్ ఇన్స్టిట్యూట్ (TMI) నుండి సంస్థాపకులు సీఈఓ కార్తిక్ సబూ మరియు పాలసీ & రీసెర్చ్ హెడ్ శ్రీకర్ నాగసుబ్రహ్మణ్యం రచించారు.ఈ వివరణా పత్రమును సమీక్షించి విలువైన సూచనలను  అందించిన ఎన్ఫోల్డ్ రిసెర్చ్ టీమ్ సభ్యులు స్వాగత రాహా, శృతి రామకృష్ణన్ మరియు గోపికా నంగియా వారికి మా కృతజ్ఞతలు. ప్రభుత్వ ఇంటర్వ్యూలలో మాకు సహాయం చేసిన ప్రివెన్షన్ టీమ్కి సంబంధించిన   పుష్పలత ఎమ్, గురురాజ్ జి.జి., లికిత్ మరియు TMI కి సంబంధించిన శ్యామ్ రాథోడ్ వారికి కూడా ధన్యవాదాలు. పరిశోధన మరియు పాఠ్యాంశ విశ్లేషణలో మాకు సహకరించిన TMI యొక్క అనుపమ ప్రదీపన్, అలాగే ఎన్ఫోల్డ్ యొక్క మీసా సుబ్రహ్మణ్యం మరియు జూహి మాథ్యూ వారికి మా కృతజ్ఞతలు. ఈ పనిలో మా ప్రశిక్షణార్థులు దిషా లహోన్, రామవత్ భాను శంకర్ నాయక్ మరియు మోనిషా సహాయం అందించారు. ఎన్ఫోల్డ్ సభ్యులు ఖుషి కన్సాల్ మరియు జూహి మాథ్యూ, విశ్వవిద్యాలయ విద్యార్థులతో అవసరాల విశ్లేషణ అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ వివరణా  పత్రం యొక్క ముసాయిదా రచన దశలో అభా/ఆభా  ఇందుర్కర్ తమ విలువైన అంతర్దృష్టులతో మాకు సహాయం చేసారు. వారి సహకారం కోసం మేము కృతజ్ఞులమై ఉన్నాము.

ఈ వివరణా పత్రము యొక్క ఆకారము, రూపురేఖలు మరియు విన్యాసమును ఎన్ఫోల్డ్లోని మల్టీమీడియా డిజైనర్ రుమ్ఝుమ్ గుప్తా చేశారు.

చివరిగా, పిల్లలు మరియు యువత కోసం మరింత సురక్షితమైన, సమగ్రతతో కూడిన, గౌరవాన్ని నిశ్చితపరిచే, నేర్చుకునే వాతావరణాలను నిర్మించడానికి కృషి చేస్తున్న ప్రతి వ్యక్తి మరియు సంస్థకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ పాలసీ వివరణా పత్రమును భారతదేశంలోని పిల్లలు మరియు యువత నుండి ప్రేరణ పొందింది మరియు వారికే అంకితం చేయబడింది.

# పదకోశం

**భరోసా కేంద్రాలు (Bharosa Centres):** తెలంగాణలో హింసకు గురైన బాధితులకు సహాయం అందించడానికి రూపొందించిన మద్దతు వ్యవస్థ. చైల్డ్‌లైన్ (1098) మరియు షీ టీమ్స్‌తో కలిసి, ఈ కేంద్రాలు భద్రత, దుర్వినియోగం మరియు మానసిక ఆరోగ్య సమస్యలపై సహాయం అవసరమైన విద్యార్థులకు ప్రత్యేక సిఫారసు మార్గంగా పనిచేస్తాయి.

**చెలిమి (Chelimi):** 2023లో ప్రారంభించబడిన తెలంగాణ యొక్క "హ్యాపినెస్ కరికులమ్". ఢిల్లీ మోడల్‌ను ఆధారంగా తీసుకొని రూపొందించిన ఈ కార్యక్రమం, మైండ్‌ఫుల్‌నెస్, భావోద్వేగ అవగాహన మరియు సామాజిక నైపుణ్యాలపై దృష్టి సారించి విద్యార్థుల సమగ్ర క్షేమం మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది.

**సైబర్ రాయబారులు (Cyber Ambassadors – CybHER / Cyber Congress):** తెలంగాణ పోలీస్ (మహిళల రక్షణ విభాగం) ఆధ్వర్యంలో నిర్వహించబడే డిజిటల్ భద్రత కార్యక్రమం. ఈ కార్యక్రమం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సహాయక బోధనకారులుగా శిక్షణ ఇస్తుంది. సైబర్ బుల్లీయింగ్, గ్రూమింగ్, తప్పుడు సమాచారాన్ని నిరోధించడం ప్రధాన లక్ష్యాలు అయినప్పటికీ, ప్రస్తుతం ఈ కార్యక్రమం రాష్ట్రంలోని మొత్తం విద్యార్థులలో కేవలం కొద్దిమందికే చేరుకుంటోంది.

**బాలిక సాధికారత క్లబ్బులు (Girl Child Empowerment Clubs):** 2025లో ప్రారంభించబడిన రాష్ట్ర స్థాయి కార్యక్రమం. పాఠశాలలలో కిశోర బాలికల నాయకత్వం, ఆరోగ్య అవగాహన మరియు సామాజిక మద్దతును పెంపొందించడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం మరియు బాలికలు ఎదుర్కొనే ప్రత్యేక సవాళ్లను పరిష్కరించడం ఈ సంఘాల లక్ష్యం.

**మన టీవీ / టీ-శాట్ (తెలంగాణ నైపుణ్యాలు, శిక్షణార్జన మరియు  తర్ఫీదు):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన డిజిటల్ విద్యా నెట్‌వర్క్ మరియు శాటిలైట్ ఆధారిత ప్రసార వేదిక. ఇది విద్యార్థుల బోధనకు మరియు పెద్ద స్థాయి ఉపాధ్యాయ శిక్షణకు డిజిటల్ ఆధారంగా పనిచేస్తుంది. విద్యార్థుల క్షేమానికి సంబంధించి AI ఆధారిత మద్దతు సాధనాలను ఇవ్వగల సామర్థ్యం దీనికి ఉంది.

**పరాఖ్ (సమగ్ర అభివృద్ధి కోసం పనితీరు మూల్యాంకనం సమీక్ష మరియు విశ్లేషణ):** NCERT ఆధ్వర్యంలోని జాతీయ స్థాయి ప్రమాణ నిర్ధారణ సంస్థ. ఇది రాష్ట్రీయ సర్వేక్షణ్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) నిర్వహణకు బాధ్యత వహిస్తుంది. తెలంగాణలో పరాఖ్ (PARAKH) అంచనాలు విద్యా ఫలితాలతో పాటు సామాజిక–భావోద్వేగ సూచికలను కూడా కొలుస్తాయి, ఇవి విద్యార్థుల మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగ మద్దతు వ్యవస్థలలో ఉన్న గణనీయమైన లోపాలను వెల్లడిస్తాయి.

**పోక్సో పై చైతన్యం (POCSO Pai Chaitanyam):**

2024లో తెలంగాణలో ప్రారంభించబడిన అవగాహన కార్యక్రమం. పాఠశాల పిల్లలు మరియు కిశోరులకు పోక్సో చట్టం మరియు లైంగిక దుర్వినియోగం పై అవగాహన కల్పించడం దీని లక్ష్యం. "మంచి స్పర్శ – చెడు స్పర్శ" అంశాలపై శిక్షణ సమావేశాలు నిర్వహించడం ద్వారా నేరాల నివేదికలను ప్రోత్సహిస్తుంది.

**పునరుద్ధరణాత్మక దృక్పథం (RA):** శిక్షాత్మక చర్యల నుండి సంబంధాల నిర్మాణం మరియు బాధ్యత వైపు దృష్టిని మళ్లించే బోధనా మరియు క్రమశిక్షణా ఫ్రేమ్‌వర్క్. “ఎవరు తప్పు చేశారు?” అనే ప్రశ్నకు బదులు, “ఎవరికి హాని జరిగింది, వారి అవసరాలు ఏమిటి, వాటిని కలిసి ఎలా సరిదిద్దగలం?” అనే ప్రశ్నలను సంఘర్షణను పరిష్కరించడానికి మరియు సమ్మిళిత పాఠశాల సంఘాలను నిర్మించడానికి RA ముందుకు తెస్తుంది.

**షీ టీమ్స్:** తెలంగాణ పోలీస్‌లోని వినూత్న విభాగం. ప్రజా ప్రదేశాలలో లైంగిక వేధింపులు మరియు మహిళల భద్రత సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేయబడింది. పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేధింపులు లేదా దుర్వినియోగాన్ని ఎదుర్కొంటున్న విద్యార్థులకు ముఖ్యమైన సిఫార్సు కేంద్రంగా పనిచేస్తుంది.

**పాఠశాలలకు సంబంధించిన లింగ ఆధారిత హింస (SRGBV):** విద్యా పరిసరాలలో లింగ ప్రమాణాలు మరియు మూస ధోరణుల కారణంగా జరిగే లైంగిక, శారీరక లేదా మానసిక హింస. సమగ్ర క్షేమ విద్య లేకపోవడం వల్ల SRGBV ఎక్కువగా కనిపిస్తోంది. ఇది పాఠశాల మానేయడాలకు మరియు దుర్బల మానసిక ఆరోగ్యానికి దారితీస్తోంది.

**తెలంగాణ మైనారిటీ గురుకుల సంస్థ (TMREIS):** తెలంగాణలోని రెసిడెన్షియల్ పాఠశాలల నెట్‌వర్క్. 2022లో 1.3 లక్షలకుపైగా విద్యార్థుల కోసం మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయ-కౌన్సిలర్లు, సూచన పెట్టెలు మరియు మానసిక నిపుణుల ద్వారా విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తుంది.

**ఉడాన్ (జార్ఖండ్):** జార్ఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న ప్రభుత్వ ఆధ్వర్యంలోని కిశోర విద్యా కార్యక్రమం. సమగ్ర లైంగిక విద్య (CSE) సమన్వయానికి మోడల్‌గా పేర్కొనబడింది. శిక్షణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు పరస్పర ప్రభావశీల పాఠ్యక్రమాల ద్వారా కమ్యూనిటీ వ్యతిరేకతను సమర్థవంతంగా ఎదుర్కొన్న కార్యక్రమంగా ఇది గుర్తింపు పొందింది.

**విలువల విద్యా రూపకల్పన (Value Education Framework):** తరగతులు 1 నుండి 10 వరకు తెలంగాణ పాఠశాలల కోసం సిఫారసు చేయబడిన పాఠ్య నిర్మాణం. ఇది ఐదు పరస్పర సంబంధిత స్తంభాలపై ఆధారపడి ఉంది: సామాజిక–భావోద్వేగ అభ్యాసం (SEL), లింగ సమానత్వం మరియు లైంగిక విద్య, వ్యక్తిగత సురక్షిత శిక్షణ (PSE), మరియు డిజిటల్ క్షేమం. విడివిడిగా ఉన్న చర్యలను దాటి, పిల్లల రక్షణ మరియు ఆరోగ్యానికి సమగ్ర పాఠ్య ఆధారిత విధానాన్ని స్థాపించడం దీని లక్ష్యం.

# కార్యనిర్వాహక సారాంశం

సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం, బేటీ బచావో బేటీ పడావో, రాష్ట్రీయ కిశోర్ స్వాస్థ్య కార్యక్రమ్, హెల్త్ అండ్ వెల్-బీయింగ్ ప్రోగ్రామ్ వంటి జాతీయ మరియు రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, అలాగే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన చెలిమి (హ్యాపినెస్ కరికులమ్), పోక్సో పై చైతన్యం, షీ టీమ్స్, మరియు బాలిక సాధికారత క్లబ్బులు. ఇవన్నీ బాలల ఆరోగ్యం, రక్షణ మరియు విద్యను ప్రోత్సహించడానికి బలమైన పునాదిని ఏర్పాటు చేశాయి.

అయితే, ఈ చర్యలు ఉన్నప్పటికీ, తెలంగాణలో రోజుకు సగటున కనీసం 17 మంది పిల్లలు నేరాల బాధితులుగా నమోదవుతున్నారని నివేదికలు సూచిస్తున్నాయి.[1] మా పరిశోధనల ఫలితాలు తరగతుల అంతటా సమగ్ర 'క్షేమ' విద్య లేకపోవడాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.[2] మా పరిశోధన ప్రకారం,[3] ఈ లోపం పాఠశాలలకు సంబంధించిన లింగ ఆధారిత హింస, బాల్య వివాహం, కిశోర గర్భధారణ, మానవ అక్రమ రవాణా, మానసిక ఆరోగ్య సమస్యలు, వేధింపు, మరియు సైబర్ ప్రమాదాలు వంటి తీవ్రమైన సమస్యలకు దోహదపడుతోంది. ఇవన్నీ విద్యా ఫలితాలను మరియు విద్యార్థుల హాజరును దెబ్బతీయుతున్నాయి.

అదనంగా, తెలంగాణలో కనీసం 96.3 శాతం కిశోరులకు ఇంట్లో స్మార్ట్‌ఫోన్ ప్రాప్తి ఉంది.[4] దీనివల్ల సైబర్ వేధింపు మరియు చిత్రాధారిత దుర్వినియోగం వంటి డిజిటల్ ప్రమాదాలు పెరిగాయి. ఈ పరిస్థితి పాఠశాల స్థాయిలో ముందస్తు, చురుకైన స్పందన అవసరమని సూచిస్తోంది.[5] తెలంగాణలో నిర్వహించిన పరాఖ్ (సమగ్ర అభివృద్ధి కోసం పనితీరు మూల్యాంకనం సమీక్ష మరియు విశ్లేషణ) అంచనాలు, కార్యాచరణ ఆధారిత విద్యలో రాష్ట్రం సాధించిన పురోగతి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సామాజిక–భావోద్వేగ అభ్యాసం (SEL) లో మాత్రం ప్రతిబింబించడంలేదని వెల్లడించాయి.[6]

లింగ మార్పిడి చెందిన వారి మరియు ఇంటర్‌సెక్స్ పిల్లలు, వికలాంగ పిల్లలు, మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు వంటి అసురక్షిత గుంపులపై వివక్ష కొనసాగుతోంది.[7] ఈ వివక్ష కారణంగా వారు విద్యా వ్యవస్థ నుంచి వెలివేయబడుతున్నారు, మరియు ఈ వర్గాల విద్యార్థులలో పాఠశాల మానేయడం (డ్రాప్‌ఔట్ రేట్లు) అధికంగా కనిపిస్తోంది. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా/NALSA) వర్సెస్ (v.) యూనియన్ ఆఫ్ ఇండియా (Union of India) (2014)[8] వంటి ప్రగతిశీల న్యాయ తీర్పులు మరియు లింగ మార్పిడి చెందిన వారి-సమావేశక సమగ్ర లైంగిక విద్యకు సంబంధించిన తాజా న్యాయ మార్గనిర్దేశాలు ఉన్నప్పటికీ, ఈ వివక్ష కొనసాగుతూనే ఉంది.[9]

ఈ నేపథ్యంలో, విడివిడిగా అమలవుతున్న చర్యలను మించి, మొత్తం పిల్లల సమగ్ర క్షేమాన్ని పరిష్కరించే ఒక ఏకీకృత, పాఠ్యక్రమ ఆధారిత నిర్మాణాత్మక మరియు ప్రాథమిక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అత్యవసర అవసరం ఉంది.[10] **ఈ పాలసీ బ్రీఫ్, తెలంగాణ విద్యాశాఖ తరగతులు 1 నుండి 10 వరకు అమలు చేయగల, విలువల విద్య ఆధారిత బలమైన వ్యవస్థను ప్రతిపాదిస్తోంది. ఇది ఐదు పరస్పర సంబంధిత స్తంభాలపై నిర్మించబడాలి: సామాజిక-భావోద్వేగ అభ్యాసం (SEL), లింగ సమానత్వం మరియు లైంగిక విద్య, వ్యక్తిగత సురక్షిత శిక్షణ (PSE), డిజిటల్ క్షేమం, మరియు డిజిటల్ పౌరసత్వం.**

[1] Crime in India 2023, NCRB
[2] Appendix C
[3] Appendix B
[4] Annual Status of Education Report 2024, Pratham Foundation
[5] Mehra D, Lakiang T, Kathuria N, Kumar M, Mehra S, Sharma S. (2022). Mental Health Interventions among Adolescents in India: A Scoping Review.
[6] PARAKH Rashtriya Sarvekshan, NCERT. (2024).
[7] National Council of Educational Research and Training, Department of Gender Studies. Inclusion of transgender children in school education.
[8] National Legal Services Authority v. Union of India, (2014)
[9] Appendix A
[10] Slade, Sean & Griffith, D.. (2013). A whole child approach to student success. KEDI Journal of Educational Policy. 21-35.

సిఫార్సుల్లో భాగంగా, **తరగతులు 11–12 కోసం కిశోరుల లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం, జీవన నైపుణ్యాలపై దృష్టి సారించిన ప్రత్యేక పాఠ్యక్రమాన్ని రూపొందించాలని సూచించబడింది. అలాగే,** తరగతులు 6–10 జీవ శాస్త్రం పాఠ్యక్రమాన్ని నవీకరించి, కేవలం పునరుత్పత్తి అభివృద్ధి వరకు పరిమితం కాకుండా, యౌవన దశలో జరిగే భావోద్వేగ, లైంగిక మరియు శారీరక అభివృద్ధిని కూడా చేర్చాలని సిఫార్సు చేయబడింది. అదనంగా, లింగ ఆధారిత వివక్ష, లింగ ఆధారిత హింస, మరియు లింగమార్పిడి అనుభవాలను సామాజిక శాస్త్రాల పాఠ్యక్రమంలో భాగంగా చేర్చాలని సూచించబడింది.

ఈ పాఠ్య మార్పులతో పాటు, పాఠశాల వాతావరణం అంతటా బోధనా విధానంలో పునరుద్ధరణాత్మక పద్ధతులను సమగ్రంగా అమలు చేయడం మరియు ఉపాధ్యాయ శిక్షణలో వాటిని అంతర్భాగంగా చేర్చడం ద్వారా, శిక్షాత్మక స్పందనలకు బదులుగా సంబంధాల పునర్నిర్మాణం మరియు పంచుకోబడిన బాధ్యతను ప్రోత్సహించవచ్చు.[11]

కర్ణాటక ప్రభుత్వ ఇటీవల ప్రవేశపెట్టిన విలువల విద్య కార్యక్రమం[12] మరియు జార్ఖండ్‌లో అమలులో ఉన్న ఉడాన్[13] కార్యక్రమం వంటి ఉదాహరణలు, విధాన పునఃసంఘటన, దశలవారీ అమలు, మరియు SCERT, DIET వంటి ఉన్నత వ్యవస్థలను వినియోగించడం ద్వారా ఈ విధమైన ఏకీకృత దృక్పథం అమలు చేయడం సాధ్యమేనని చూపిస్తున్నాయి. ఈ విధానం తెలంగాణ రాష్ట్ర "అందరికీ విద్య" దృష్టికోణానికి మరియు జాతీయ విద్యా విధానం (NEP) 2020కు అనుగుణంగా ఉంటుంది. అలాగే, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సహకరిస్తుంది: SDG 3 (ఆరోగ్యం), SDG 4 (నాణ్యమైన విద్య), SDG 5 (లింగ సమానత్వం), మరియు SDG 16.

ఈ ఐదు స్తంభాలను ఉపాధ్యాయ శిక్షణ మరియు సంస్థాగత రక్షణలతో కలిసి పాఠశాల పాఠ్యక్రమంలో అంతర్భాగంగా అమలు చేయడం ద్వారా, తెలంగాణ విద్యాశాఖ బాలల రక్షణను బలోపేతం చేయగలదు, కిశోరుల ఆరోగ్యాన్ని మెరుగుపరచగలదు, మరియు సానుభూతి, స్థైర్యం, బాధ్యత గల పౌరులను తయారు చేసే తరం నిర్మాణానికి తోడ్పడగలదు.

[11] Enfold Proactive Health Trust. (September, 2025). Restorative approaches as a pathway to good schools: A white paper
[12] Vyas, A. (2025). Karnataka's new textbook takes on bullying, body shaming, and stereotypes. The Times of India.
[13] Centre for Catalyzing Change (C3). (2019, September). UDAAN: Adolescence education program, Jharkhand: In school. At scale.

# ప్రస్తావన

తెలంగాణలోని పిల్లలు మరియు కిశోరులు నేడు పరస్పరంగా అనుసంధానమైన, అత్యవసరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వీటిలో బాల్య వివాహాల అధిక ప్రబలత, కిశోర గర్భధారణ, పాఠశాలలకు సంబంధించిన లింగ ఆధారిత హింస (SRGBV) మరియు వేధింపు వంటి సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ డిజిటల్ ప్రమాదాల నేపథ్యంతో కూడి ఉన్నాయి. అంతేకాకుండా, మానసిక ఆరోగ్యం మరియు యౌవన దశలో జరిగే శారీరక మార్పుల చుట్టూ నెలకొన్న మౌనం మరియు ముద్రణ (స్టిగ్మా) కూడా ఈ సవాళ్లను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ పరిస్థితిని పట్టిక–1లో వివరించారు.

***పట్టిక 1. కీలక సవాళ్ల స్థూలదృష్టి***

## కిశోర గర్భధారణ (వయస్సు 15–19)

*ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 (2019–21)*

15–19 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో **8%** మంది ఇప్పటికే సంతానోత్పత్తిని ప్రారంభించారు.

జాతీయ సగటు అయిన **6.8%** కంటే ఎక్కువ. గ్రామీణ ప్రాంతాలు అసమానంగా ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి.

## బాల్య వివాహం

*ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 (2019–21)*

20–24 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో **23.5%** మంది 18 సంవత్సరాల వయస్సు పూర్తయ్యేలోపు వివాహం చేసుకున్నారు.

NFHS-4 (26.3%)తో పోలిస్తే తగ్గుదల ఉన్నప్పటికీ, ఇది ఇంకా గణనీయంగానే ఉంది. జోక్య చర్యలు ఉన్నప్పటికీ అధిక రేటు కొనసాగుతోంది.

## బాలలపై దుర్వినియోగం (పోక్సో చట్టం కేసులు)

*ఎన్‌సీఆర్‌బీ, క్రైమ్ ఇన్ ఇండియా, 2023*

2022 నుండి తెలంగాణలో పోక్సో కేసులు **8%** పెరిగాయి.

ఈ కేసుల్లో **2/3** వంతుకు మించినవి బాలలపై అత్యాచారానికి సంబంధించినవే, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. ఇది నివేదికలు పెరగడం తో పాటు తీవ్రమైన దుర్వినియోగం అధికంగా ఉండడాన్ని సూచిస్తుంది.

## మానసిక ఆరోగ్యం (ఆందోళన & డిప్రెషన్)

*పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ – తెలంగాణ,*
*ఎన్‌సీఈఆర్టీ, 2024*
*J Educ Health Promot, 2022*

విద్యార్థుల్లో **4%** మంది విషాదంగా/అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు; **11%** మందికి ఆందోళన; **17%** మందికి పాఠశాల పనిపై ఒత్తిడి; **13%** మంది ఒంటరితనాన్ని అనుభవించారు; ఉపాధ్యాయుల్లో కేవలం **3%** మందికే తరగతుల్లో భావోద్వేగ మద్దతు లభిస్తున్నట్లు అనిపించింది.

2022లో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఒక అధ్యయనం, హైస్కూల్ కిశోరుల్లో మానసిక కుంగుబాటు మరియు ఆందోళన గణనీయంగా ఉన్నట్లు వెల్లడించింది.

సామాజిక-భావోద్వేగ అభ్యాసం (SEL) అసమానంగా అమలవుతోంది మరియు తెలంగాణ పాఠశాల వ్యవస్థ అంతటా సమగ్రంగా కలపబడలేదు.

లింగ వైవిధ్యం కలిగిన యువత మరియు వెనుకబడిన సముదాయాల పిల్లలు SRGBV, అపహాస్యం, మరియు మద్దతు లోపం కారణంగా ప్రత్యేకంగా అసురక్షిత స్థితిలో ఉన్నారు.

## డిజిటల్ ప్రమాదాలు / స్మార్ట్‌ఫోన్ వినియోగం

*ఏఎస్ఈఆర్, 2024; ఇండియన్ అడోలెసెంట్ మెంటల్ హెల్త్ స్టడీస్*

14–16 సంవత్సరాల కిశోరుల్లో **96.3%** మంది ఇంట్లో స్మార్ట్‌ఫోన్ వాడుతున్నారు; 82.5% మంది సామాజిక మాధ్యమాల కోసం వినియోగిస్తున్నారు.

మార్గనిర్దేశం లేకుండా వేగంగా డిజిటల్ వినియోగం పెరగడం వల్ల సైబర్ వేధింపు, గ్రూమింగ్, తప్పుడు సమాచారం, మరియు సమస్యాత్మక వినియోగం ప్రమాదాలు పెరుగుతున్నాయి.

తెలంగాణలో పనిచేస్తున్న ముఖ్య సమాచారదారులు సూచించినట్లుగా, లైంగికత, లింగం మరియు పునరుత్పత్తి ఆరోగ్యంపై ఖచ్చితమైన సమాచారం లేకపోవడం వల్ల యువత తప్పుడు సమాచారానికి, తొందర గర్భధారణకు, అసురక్షిత ఆచరణలకు మరియు దుర్బల మానసిక ఆరోగ్యానికి గురవుతున్నారు.[14] అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయి సమీక్షలు కూడా కిశోరుల మానసిక ఆరోగ్య భారము పెరుగుతోందని, అలాగే ఇది హింస, ముద్రణ, మరియు డిజిటల్ ఒత్తిడితో గట్టిగా అనుసంధానమై ఉందని నమోదు చేశాయి.[15 16 17] ఈ సమీక్షలు పాఠశాలలే ప్రోత్సాహక మరియు నివారణాత్మక మద్దతుకు ప్రధాన వేదికలుగా ఉండాలని సూచిస్తున్నాయి.[18]

[14] Appendix B
[15] World Health Organization. (2025). Adolescent mental health.
[16] Mehra D, Lakiang T, Kathuria N, Kumar M, Mehra S, Sharma S. (2022). Mental Health Interventions among Adolescents in India: A Scoping Review.
[17] Moitra M, Owens S, Hailemariam M, Wilson KS, Mensa-Kwao A, Gonese G, Kamamia CK, White B, Young DM, Collins PY. (2023). Global Mental Health: Where We Are and Where We Are Going.
[18] O'Reilly M, Svirydzenka N, Adams S, Dogra N. (2018). Review of mental health promotion interventions in schools.

# పరిశోధన విధానం

ఈ పాలసీ వివరణ క్రింది విశ్లేషణల ఆధారంగా రూపొందించబడింది: తెలంగాణ రాష్ట్ర పాఠ్య పుస్తకాల సమీక్ష, ముఖ్య సమాచారదారుల ఇంటర్వ్యూలు, అంశాలకు సంబంధించిన ద్వితీయ స్థాయి జ్ఞాన వనరులపై సాహిత్య సమీక్ష, అంతర్జాతీయ మరియు దేశీయ దృష్టాంత అధ్యయనం, అలాగే జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో అమలులో ఉన్న ప్రభుత్వ పథకాలు మరియు విధానాల విశ్లేషణ.

## రాష్ట్ర పాఠ్యపుస్తకాల సమీక్ష

2011 తెలంగాణ రాష్ట్ర పాఠ్య ప్రణాళిక రూపకల్పన (Telangana State Curriculum Framework) కింద ఉన్న క్రింది పాఠ్యపుస్తకాలను విశ్లేషించారు: తరగతులు 1 నుండి 10 వరకు ఇంగ్లీష్ సిలబస్, తరగతులు 6 నుండి 10 వరకు సామాజిక శాస్త్రం సిలబస్, తరగతులు 3 నుండి 5 వరకు పర్యావరణ అధ్యయనాలు (EVS) పాఠ్య ప్రణాళిక మరియు తరగతులు 8 నుండి 10 వరకు జీవ శాస్త్రం సిలబస్. వీటి విషయాలను అంచనా వేయడానికి ఉపయోగించిన ప్రమాణాలు: ఎన్‌ఫోల్డ్ ప్రొయాక్టివ్ హెల్త్ ట్రస్ట్‌లోని పాఠ్య రూపకల్పన బృందం నిర్దేశించిన ప్రమాణాలు, యు.ఎన్.ఎఫ్.పి.ఏ., యునెస్కో, యు.ఎన్. ఎయిడ్స్, యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ[19] సంయుక్తంగా విడుదల చేసిన అంతర్జాతీయ లైంగిక విద్య సాంకేతిక మార్గదర్శకాలు (ITGSE), మరియు జాతీయ విద్యా విధానం (NEP) 2020లో ఇచ్చిన దిశానిర్దేశాలు.

## ముఖ్య సమాచారదారుల ఇంటర్వ్యూలు

ఈ ఇంటర్వ్యూలు క్రింది వర్గాలను కవర్ చేశాయి: 4 జిల్లా కలెక్టర్లు, 3 జిల్లాల జిల్లా విద్య, సంక్షేమ, మరియు మహిళా-శిశు రక్షణ అధికారులు, తెలంగాణలో పనిచేసిన అనుభవం ఉన్న 4 స్వచ్ఛంద సంస్థలు మరియు 1 చట్ట అమలు అధికారి.

## ప్రాంతీయ కవరేజ్

ముఖ్య సమాచారదారుల ఇంటర్వ్యూల కోసం సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మరియు కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల భాగస్వాములను ఎంపిక చేశారు. ఇవి భౌగోళికంగా, ఆర్థికంగా మరియు జనాభా పరంగా తెలంగాణలోని విభిన్న సందర్భాలను ప్రాతినిధ్యం వహించే మూడు భిన్న ప్రాంతాలుగా ఎంపికయ్యాయి.

## డెస్క్ రీసెర్చ్

ఈ సమీక్షలో రాజ్యాంగ మరియు చట్టపరమైన బాధ్యతలు, ప్రభుత్వ విధానాలు, పథకాలు మరియు కార్యక్రమాలు, అంతర్జాతీయ మరియు దేశీయ దృష్టాంత అధ్యయనాలు చేర్చబడ్డాయి.

[19] The UN International Technical Guidance on Sexuality Education (ITGSE) was published by UNESCO, UNAIDS, UNICEF, UNFPA, and WHO in 2009

# నేపథ్యం

తెలంగాణ ప్రభుత్వం చెలిమి (హ్యాపినెస్ కరికులమ్), పోక్సోపై చైతన్యం, షీ టీమ్స్, మరియు బాలిక సాధికారత క్లబ్బులు వంటి విద్యా సంస్కరణలలో ముందంజలో నిలిచింది. అయితే, పాఠశాలలకు వెళ్లే పిల్లలు తమ సమగ్ర క్షేమానికి సంబంధించి ఇంకా క్రింది అడ్డంకులను ఎదుర్కొంటూనే ఉన్నారు:




**సామాజిక-భావ ప్రేరిత ఒత్తిడి:**

విద్యార్థులు తీవ్రమైన విద్యా ఒత్తిడి మరియు పరీక్షల భయాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ ఒత్తిడిని వేధింపు వంటి ఘటనలు మరింత తీవ్రతరం చేస్తున్నాయి.[20] భారతదేశంలోని పాఠశాలలపై నిర్వహించిన అనేక అధ్యయనాలు, వేధింపు అనేది హాజరు లోపం, విద్యా ప్రదర్శన తగ్గుదల, మరియు స్వీయ హాని ప్రమాదం పెరగడం వంటి అంశాలతో బలమైన సంబంధం కలిగి ఉందని చూపిస్తున్నాయి.[21] తెలంగాణ పాఠశాలల్లో భావోద్వేగ మరియు మానసిక ఆరోగ్యంపై పరాఖ్ (PARAKH) నివేదిక చేసిన విశ్లేషణ ప్రకారం, 14 శాతం విద్యార్థులు తాము బాధగా లేదా అసంతృప్తిగా అనుభూతి చెందుతున్నామని తెలిపారు. 11 శాతం మంది ఆందోళనగా లేదా కలవరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 17 శాతం మంది పాఠశాల పనివల్ల ఒత్తిడిగా అనుభూతి చెందుతున్నట్లు తెలిపారు. 13 శాతం మంది ఒంటరితనాన్ని లేదా వేరుపాటును అనుభవిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా, 22 శాతం మంది తాము బాధగా ఉన్నప్పుడు ఎవరితోనైనా మాట్లాడటానికి అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపారు.[22]

[20] Vasudevan, N., & Ramesh, G. (2025). Addressing the mounting academic pressures of Indian students: The need of the hour. Journal of Economics, Finance and Management Studies
[21] UNICEF. (2019). Behind the numbers: Ending school violence and bullying.
[22] PARAKH Rashtriya Sarvekshan, NCERT. (2024).
[23] United Nations Girls' Education Initiative. (2016). Out in the open: Education sector responses to violence based on sexual orientation and gender identity expression.

లింగ మార్పిడి చెందిన మరియు లింగ వైవిధ్యం కలిగిన విద్యార్థుల విషయంలో, వేధింపులు మరియు వెలివేతలు అధిక డ్రాప్‌ఔట్ రేట్లు మరియు దుర్బల మానసిక ఆరోగ్యానికి దారితీస్తున్నాయి.[23] అదనంగా, కిశోరుల్లో సామాజిక మాధ్యమాల వినియోగం పెరగడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. తెలంగాణలో 14–16 ఏళ్ల వయస్సు గల పిల్లల్లో సుమారు 82.5 శాతం మంది సామాజిక మాధ్యమాల కంటెంట్‌తో చురుకుగా అనుసంధానమవుతున్నారు.[24] అధ్యయనాలు సూచిస్తున్నట్లుగా, అధిక స్మార్ట్‌ఫోన్ వినియోగంలో ఉన్న కిశోరులు ఆందోళన మరియు మానసిక కుంగుబాటుకు గణనీయంగా ఎక్కువగా లోనయ్యే అవకాశం ఉంది.[25] తెలంగాణ రాష్ట్ర పాఠ్యచట్రం (2011) సమగ్ర అభివృద్ధిని ప్రాధాన్యంగా పేర్కొన్నప్పటికీ, పాఠ్యపుస్తకాల విశ్లేషణలో మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, వేధింపు నివారణ సందేశాలు, మరియు డిజిటల్ క్షేమంపై తగినంత కవరేజ్ లేదని వెల్లడైంది.[26]

తెలంగాణ రాష్ట్రం పెరుగుతున్న మానసిక ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కొన్ని చర్యలు తీసుకుంది. 2022లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ (TMREIS) హైదరాబాద్‌లో 1.3 లక్షలకుపైగా విద్యార్థుల కోసం ఒక మానసిక ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయ–కౌన్సిలర్లు, ప్రత్యేక హెల్ప్‌లైన్, మరియు విద్యార్థులు తమ ఫిర్యాదులు, అభిప్రాయాలు తెలియజేయడానికి మరియు మానసిక ఆరోగ్య సహాయం కోరడానికి పాఠశాలల్లో సూచన పెట్టెలు ఏర్పాటు చేయబడ్డాయి.[27]

ఉపాధ్యాయ–సలహాదారులు ఈ పెట్టెలను క్రమం తప్పకుండా తెరిచి, అందులో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తారు. అవసరమైన సందర్భాలలో అర్హత కలిగిన మానసిక నిపుణుడు బృందం ద్వారా మార్గదర్శక సమావేశాలు సెషన్లు కూడా నిర్వహించబడతాయి.[28] ఈ ప్రతిస్పందనాత్మక చర్యలు విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి ముఖ్యమైనవే. అయితే, విద్యార్థుల్లో స్థైర్యాన్ని పెంపొందించడానికి సామాజిక–భావోద్వేగ అభ్యాసంను (SEL) కలిగి ఉన్న ముందస్తు, క్రియాశీలమైన ప్రయత్నం కూడా రాష్ట్రానికి అవసరం.

**తెలంగాణలో 14–16 ఏళ్ల వయసు గల పిల్లలలో సుమారు 82.5% మంది సోషల్ మీడియా కంటెంట్‌లో నిమగ్నమైవుంటారు**



*Annual Status of Education Report 2024, Pratham Foundation*

### లింగ సమానత్వం మరియు లైంగిక ఆరోగ్యం లో ఉన్న లోపాలు:

ముఖ్య సమాచారదారులు మరియు నిపుణుల ప్రకారం,[29] సమాజంలో లోతుగా పాతుకుపోయిన లింగ అసమానతలు విద్యార్థుల ఆందోళన, డ్రాప్‌ఔట్ రేట్లు పెరగడం, మరియు విద్యా ప్రదర్శన తగ్గడానికి కారణమవుతున్నాయి. ఈ అసమానతల్లో బాలికలు అసమానంగా గృహ బాధ్యతలు మోయడం వల్ల హాజరు ప్రభావితమవడం, బాలురు తమ భావాలను వ్యక్తపరచకుండా నిరుత్సాహపరచబడడం, మరియు లింగ వైవిధ్యం కలిగిన విద్యార్థులు మాటల వేధింపులు, తప్పుగా సంబోధించబడటం, మరియు సురక్షిత సౌకర్యాల లోపాన్ని ఎదుర్కొనడం వంటి అంశాలు ఉన్నాయి.

పాఠ్యక్రమాలు మహిళలను ప్రధానంగా సంరక్షణ పాత్రల్లో మాత్రమే, మరియు పురుషులను అధికార స్థానాల్లో మాత్రమే చూపించడం ద్వారా ఈ లింగ మూసలను పాఠశాలలు మరింత బలోపేతం చేసే ప్రమాదం ఉంది. తెలంగాణలో కిశోర గర్భధారణ రేటు 8 శాతం ఉండటం, ఇది జాతీయ సగటు 6.8 శాతం కంటే ఎక్కువగా ఉండటం, ఒక తీవ్రమైన ఆందోళనకర అంశం.[30]

[24] Annual Status of Education Report 2024, Pratham Foundation
[25] Jain, T., & G. P., P. A. (2023). A cross-sectional study to assess the prevalence and determinants of psychological problems among school-going adolescents of a rural area of Uttarakhand, India. International Journal of Adolescent Medicine and Health.
[26] Appendix B
[27] The Hindu Bureau. (2022, December 3AppendixIS and HHF launch mental health programs for students. The Hindu.
[28] TMREIS to launch a mental health program for over 1.3 lakh students in Hyderabad. The New Indian Express. (2022).
[29] Appendix B
[30] National Family and Health Survey (NFHS) - 5

ప్రస్తుతం పాఠ్యక్రమంలో లైంగిక విద్యకు సంబంధించిన జ్ఞానం చాలా పరిమితంగా ఉంది. ప్రస్తుత పాఠ్యక్రమాలు కేవలం ప్రాథమిక జీవశాస్త్ర అంశాలకే పరిమితం అయి, రుతుస్రావ నిర్వహణ, జననేంద్రియ ఆరోగ్యం మరియు పరిశుభ్రత, శరీర ప్రతిఛాయ, సమ్మతి, మరియు సురక్షిత ఆచరణలు వంటి కీలక అంశాలను విస్మరిస్తున్నాయి.[31] మా పరిశోధన ప్రకారం, బాలికలు రుతుస్రావ నిర్వహణ, బాల్య వివాహం, మరియు కిశోర గర్భధారణల విషయంలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో, బాలురు యౌవన దశ, గౌరవం, మరియు పంచుకోబడిన బాధ్యతలపై తగిన మార్గదర్శకత్వం లేకుండా ఉంటున్నారు.[32]

జార్ఖండ్‌లో అమలులో ఉన్న ఉడాన్ (UDAAN)[33] కార్యక్రమం ఒక ముఖ్యమైన దృష్టాంత అధ్యయనంగా నిలుస్తుంది. ఇది శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, పరస్పర ప్రభావశీల వనరులు, మరియు యువతకు అనుకూలమైన సేవల ద్వారా ప్రభుత్వ పాఠశాలల పాఠ్యక్రమంలో సమగ్ర లైంగిక విద్యను సమన్వయం చేసిన ఒక వినూత్న కార్యక్రమం. విషయాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చడం మరియు వాటాదారులను భాగస్వాములుగా చేయడం ద్వారా, ఈ కార్యక్రమం సమాజ వ్యతిరేకతను విజయవంతంగా ఎదుర్కొంది. ఫలితంగా, కిశోరుల్లో లింగ సమానత్వం, లైంగిక ఆరోగ్య అవగాహన, మరియు సాధికారతను ప్రోత్సహించింది. ఈ విస్తరించగల ఉదాహరణ, కిశోరుల జీవన నైపుణ్యాలు మరియు ఆరోగ్య జ్ఞానం మెరుగుపడటంలో దాని ప్రభావం కోసం గుర్తింపు పొందింది.

**15–19 ఏళ్ల వయసు గల మహిళలలో 8% ఇప్పటికే తల్లిగా ఉన్నారు లేదా గర్భవతి అయ్యారు**




*National Family and Health Survey (NFHS) - 5*

### పెరుగుతున్న సురక్షత  సమస్యలు:

బాల లైంగిక దుర్వినియోగం (CSA) ఒక ప్రధాన ఆందోళనగా కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రం పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల సంఖ్యలో స్థిరంగా అధిక స్థాయిని నివేదిస్తోంది. ఈ కేసుల్లో రెండు మూడవ వంతుకు పైగా బాల అత్యాచారానికి సంబంధించినవే ఉండటం, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ ధోరణి ప్రతి సంవత్సరం వేగంగా పెరుగుతున్న ఆన్‌లైన్ ద్వారా సులభతరం అయ్యే బాల లైంగిక దుర్వినియోగం కేసులతో కూడా సరిపోలుతోంది. ఇది స్మార్ట్‌ఫోన్ వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మరింత తీవ్రమవుతోంది.[34]

తెలంగాణ పాఠశాల పాఠ్యపుస్తకాలలో బాల లైంగిక దుర్వినియోగంపై అవగాహన పోస్టర్లు చేర్చిన కొద్ది రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. అయినప్పటికీ, శరీర భాగాలకు తగిన పదజాలం, సురక్షిత స్పర్శ మరియు సంభాషణ నియమాలు, నో - గో - టెల్ (No-Go-Tell) వ్యక్తిగత భద్రత మార్గదర్శకం, మరియు నమ్మకమైన పెద్దల భావన వంటి అంశాలను పిల్లలకు నేర్పే నిర్మితమైన, వయస్సుకు అనుగుణమైన వ్యక్తిగత సురక్షిత శిక్షణ (PSE) తరగతులు 1 నుండి 12 వరకు పాఠ్యక్రమంలో ఇంకా స్థిరంగా చేర్చబడలేదు. పోక్సో చట్టం మరియు సమగ్ర శిక్ష వంటి పథకాలు ఇప్పటికే ఈ విద్యకు అవసరమైన, చట్టపరమైన మరియు కార్యక్రమాత్మక రూపకల్పనను అందిస్తున్నాయి.

[31] Appendix C
[32] Appendix B
[33] Centre for Catalyzing Change (C3). (2019, September). UDAAN: Adolescence education program, Jharkhand: In school. At scale.
[34] Crime in India 2023, NCRB

## డిజిటల్ అసురక్షిత స్థితి:

తెలంగాణలో 96 శాతం కంటే ఎక్కువ మంది కిశోరులు ఇంట్లో స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు. వీరిలో 82.5 శాతం మంది ప్రధానంగా సామాజిక మాధ్యమాల కోసం వాటిని వినియోగిస్తున్నారు.[35] ఇది వారిని సైబర్ బెదిరింపు, వేధింపుల కోసం కుట్ర, మోసాలు, మరియు మానసిక ఆరోగ్య ప్రమాదాలకు గురిచేస్తోంది.

**తెలంగాణలో 96% కంటే ఎక్కువ మంది కిశోరులు ఇంట్లో స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు.**



*Annual Status of Education Report 2024, Pratham Foundation*

తెలంగాణ పోలీసుల సైబర్ అంబాసిడర్స్ (CybHER / Cyber Congress) కార్యక్రమం ద్వారా 3,000కు పైగా విద్యార్థులు మరియు 1,600 మంది ఉపాధ్యాయులు తోటి బోధికులుగా (వుమెన్ సేఫ్టీ వింగ్) శిక్షణ పొందారు. ఈ కార్యక్రమం ప్రశంసనీయం అయినప్పటికీ, రాష్ట్రంలోని 40,000 పాఠశాలల్లో చదువుతున్న సుమారు 50 లక్షల విద్యార్థుల వరకు చేరుకోవడానికి విస్తృత వనరులు మరియు సమయం అవసరం. తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, స్థానిక సంస్థల పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBVs), మరియు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TREIS) పాఠశాలల్లో తరగతులు 6 నుండి 9 వరకు చదువుతున్న విద్యార్థుల కోసం 'డిజిటల్ లెర్నింగ్' శిక్షణ విభాగంను ప్రవేశపెట్టింది.[36] ఈ శిక్షణ విభాగంలో కోడింగ్, డేటా సైన్స్, కృత్రిమ మేధస్సు, ఫిజికల్ కంప్యూటింగ్, డిజైన్ థింకింగ్, మరియు డిజిటల్ పౌరసత్వం వంటి అంశాలు రాష్ట్ర పాఠ్యక్రమంలో సమన్వయం చేయబడ్డాయి.[37] ఈ శిక్షణ విభాగంతో పాటు, పాఠశాలల్లో డిజిటల్ తరగతులు మరియు ICT ల్యాబ్‌లను ప్రవేశపెట్టే రాష్ట్ర 'డిజిటల్ తెలంగాణ' కార్యక్రమం, డిజిటల్ భద్రత మరియు క్షేమ స్థంభానికి అవసరమైన పాఠ్య ప్రవేశ ద్వారాలు మరియు మౌలిక సదుపాయాలను అందిస్తోంది. తెలంగాణ నైపుణ్యాలు, విద్య మరియు శిక్షణ (T-SAT) నెట్‌వర్క్, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బోధనకూ, ఉపాధ్యాయ శిక్షణ విభాగంలను పెద్ద స్థాయిలో అందించడానికీ వినియోగించగల డిజిటల్ వెన్నెముకగా పనిచేస్తుంది.[38]

ఇప్పటికే ఉన్న డిజిటల్ కార్యక్రమాలు ప్రధానంగా ప్రాప్తిపై దృష్టి సారిస్తున్నాయి. అవే కార్యక్రమాలు భద్రత మరియు క్షేమ అంశాలను కూడా సులభంగా చేర్చగలవు. గోప్యత, సమ్మతి, ఆరోగ్యకరమైన స్క్రీన్ అలవాట్లు, తప్పుడు సమాచారాన్ని గుర్తించడం, విశ్వసనీయతను నిర్ధారించడం, మరియు "మన మెదడుకు ఏం ఆహారం ఇస్తున్నాం" అనే ఆలోచనలపై శిక్షణ విభాగంలతో డిజిటల్ క్షేమం మరియు పౌరసత్వాన్ని పాఠ్యక్రమంలో చేర్చడం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సున్నితీకరణతో పాటు, విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలున్నవారిగా మాత్రమే కాకుండా సురక్షితమైన, స్థైర్యవంతమైన వినియోగదారులుగా మారడానికి అవసరం.

[35] Annual Status of Education Report 2024, Pratham Foundation
[36] Telangana Today. (February 21, 2025). Telangana rolls out digital learning module for school kids.
[37] Ibid.
[38] Remote Learning Initiatives in Telangana. Vikaspedia, Government of India.

## సమవయస్కుల హింస మరియు శారీరక దండన పెరుగుదల:

చట్టపరమైన నిషేధాలు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలు సహచరుల మధ్య సంఘర్షణలు, హింస, మరియు శారీరక శిక్షల సమస్యలను ఎదుర్కొంటూనే ఉన్నాయి.[39] ఈ సమస్యలు అన్నీ పిల్లల భద్రత, మానసిక ఆరోగ్యం, మరియు విద్య పాల్గొనుటపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. భారతదేశంలోని పంచాయతీ వంటి ఆదివాసీ పద్ధతుల నుంచి ప్రేరణ పొందిన పునరుద్ధరణాత్మక దృక్పథం (Restorative Approach – RA), ప్రస్తుతం అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రేలియా, మరియు హాంకాంగ్ వంటి దేశాలలో విస్తృతంగా అమలవుతోంది. ఇది శిక్షపై కాకుండా సంబంధాల నిర్మాణం, అనుకంప, మరియు బాధ్యతపై దృష్టిని మార్చుతుంది. "ఎవరు తప్పు చేశారు మరియు వారిని ఎలా శిక్షించాలి?" అనే ప్రశ్నకు బదులుగా, పాఠశాలలు **"ఎవరికి హాని జరిగింది, వారి అవసరాలు ఏమిటి, మరియు మనం కలిసి ఎలా సరిచేయగలం?"** అనే ప్రశ్నలను అడగడం ప్రారంభించవచ్చు.

పునరుద్ధరణాత్మక పద్ధతులు కేవలం క్రమశిక్షణా రూపకల్పనగా మాత్రమే కాకుండా, సమావేశక మరియు అనుకంపతో కూడిన అభ్యాస సముదాయాలను నిర్మించే బోధనా విధానంగా కూడా గుర్తింపు పొందుతున్నాయి.[40] యునెస్కో ప్రకారం, సామాజిక సంఘాలు, సంభాషణలు, మరియు సమూహ సమస్య పరిష్కారం వంటి పునరుద్ధరణాత్మక పద్ధతులు విద్యార్థులు తమ చర్యల ప్రభావాన్ని ఆలోచించడానికి, జరిగిన హానిని సరిచేయడానికి, మరియు అనుకంపను పెంపొందించడానికి సహాయపడతాయి.

ప్రపంచవ్యాప్తంగా చేసిన అధ్యయనాలు చూపుతున్నట్లుగా, పాఠశాల స్థాయిలో పునరుద్ధరణాత్మక ఉదాహరణను స్వీకరించిన పాఠశాలల్లో వేధింపు మరియు పోరాటాలు తగ్గాయి, హాజరు మెరుగుపడింది, ఉపాధ్యాయ–విద్యార్థి సంబంధాలు బలపడ్డాయి, భావోద్వేగ క్షేమం మెరుగుపడింది, అలాగే విద్యార్థులను విద్య నుండి దూరం చేసే జీరో-టాలరెన్స్ శిక్షా విధానాలు తగ్గాయి.

ఎన్‌ఫోల్డ్ ప్రొయాక్టీవ్ హెల్త్ ట్రస్ట్ బెంగళూరులోని పాఠశాలల్లో చేసిన పని ఈ సామర్థ్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది.[41] ఇన్నిస్‌ఫ్రీ హౌస్ స్కూల్‌లో, 77 శాతం విద్యార్థులు తాము వినబడుతున్నామని మరియు గౌరవించబడుతున్నామని అనుభూతి చెందారని తెలిపారు. 67 శాతం మంది పునరుద్ధరణాత్మక సంఘాలలో పాల్గొన్న తర్వాత కోపం, భయం, నిరాశ వంటి భావాలను మెరుగ్గా నియంత్రించగలిగామని తెలిపారు. సాందీపని అకాడమీ లో, ఉపాధ్యాయులు సహచరుల మధ్య సంఘర్షణలు తగ్గాయని, తరగతి సంబంధాలు బలపడ్డాయని, మరియు విద్యార్థులు ఉద్రిక్తతలను తొందరగా పరిష్కరించడానికి స్వచ్ఛందంగా సంఘాలను కోరుతున్నారని గమనించారు. ఇది అనుకంప మరియు సహకార సమస్య పరిష్కారాన్ని పెంపొందించింది.

కర్ణాటక ప్రభుత్వం కూడా ఎన్‌ఫోల్డ్ సిఫారసుల ఆధారంగా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలలో పునరుద్ధరణాత్మక పద్ధతులను (RP) ప్రవేశపెట్టింది.[42] NEP 2020లోని సురక్షిత, సమావేశక, మరియు సమగ్ర విద్య లక్ష్యాలకు అనుగుణంగా, అలాగే రాష్ట్ర విలువల విద్యా పాఠ్యక్రమం వంటి కార్యక్రమాలతో కలిపి, ఈ ఉదాహరణ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల అంతటా విస్తరించడం వలన భయంపై ఆధారపడ్డ క్రమశిక్షణకు బదులుగా నమ్మకం, సంభాషణ, మరియు పంచుకోబడిన బాధ్యతను తీసుకురాగలదు. ఇది హింస మరియు శారీరక శిక్షలను తగ్గించి, ప్రతి పిల్లవాడు సురక్షితంగా, విలువైనవాడిగా, మరియు నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండే పాఠశాలలను రూపొందిస్తుంది. కర్ణాటకలో విలువల విద్య మరియు RP సమన్వయం, తెలంగాణకు ఉపయోగకరమైన దృష్టాంత అధ్యయనంగా నిలుస్తుంది.

> **"వలయం తరగతిని దగ్గరగా తెచ్చింది , మరియు అనేక మందికి వారి సమస్యలను పరిష్కరించడంలో, తమ తప్పులను అర్థం చేసుకోవడంలో, ఒక సమూహంగా మారి ఒకరికి ఒకరు తోడుగా నిలబడడంలో సహాయపడింది."**
>
> – ఇన్నిస్‌ఫ్రీ హౌస్ స్కూల్, బెంగళూరు, భారతదేశం, తరగతి 7 విద్యార్థి

[39] The New Indian Express. (2018, September 24). Telangana schools failing to curb corporal punishment?
[40] Enfold Proactive Health Trust. (September, 2025). Restorative approaches as a pathway to good schools: A white paper
[41] Ibid.
[42] Vyas, A. (2025). Karnataka's new textbook takes on bullying, body shaming, and stereotypes. The Times of India.

## విద్యార్థుల శ్రేయోభివృద్ధికి ఐదు మూలస్థంభాలు

సమగ్ర మరియు  అనుసంధానించబడ్డ విద్యా స్పందనలో  సామాజిక-భావ ప్రేరిత అభ్యాసం (SEL), లింగ సమానత్వం మరియు లైంగిక విద్య, వ్యక్తిగత సురక్షితా విద్య, మరియు డిజిటల్ పౌరసత్వాలు పునరుద్ధరణ అభ్యాసాల నేపథ్యంలో  కలిపి ఉంటాయి. ఈ స్థంభాలు ఒక సమగ్ర వ్యవస్థగా అమలైనప్పుడు మాత్రమే వాటి మార్పు శక్తి పూర్తిగా వ్యక్తమవుతుంది.

SELలో బోధించబడే నైపుణ్యాలు, మిగతా అన్ని స్థంభాల విజయానికి పునాది వంటివి. స్వీయ అవగాహన మరియు స్వీయ నిర్వహణ డిజిటల్ క్షేమానికి మరియు ఆన్‌లైన్ ప్రేరణలను నియంత్రించడానికి అవసరం. అదే విధంగా, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకోవడం అనేది వ్యక్తిగత భద్రత నుండి ఆన్‌లైన్ ప్రవర్తన వరకు అన్ని ఐదు రంగాల్లో వర్తించే నైపుణ్యం.[43] భావోద్వేగంగా సురక్షితమైన అభ్యాస వాతావరణం. ఇది సమర్థవంతమైన SEL యొక్క ప్రత్యక్ష ఫలితం. విద్యార్థులు CSEలో సున్నితమైన విషయాలను చర్చించడానికి లేదా పునరుద్ధరణాత్మక సంఘాల్లో అవసరమైన సురక్షితతను వ్యక్తపరచడానికి ముందుగా అవసరమైన పరిస్థితి.[44]

పరిశోధనలు చూపించినట్లుగా, సామాజిక భావప్రేరిత అభ్యాసంను (SEL)ను లైంగిక విద్యతో కలిపినప్పుడు పిల్లల్లో అనుకంప పెరుగుతుంది, ఇతరుల పట్ల గౌరవం మెరుగుపడుతుంది, సంభాషణ సామర్థ్యం, భావాల నిర్వహణ, సానుకూల స్వీయ ప్రతిఛాయ, మరియు స్వీయ నియంత్రణ భావం పెరుగుతాయి. అలాగే, సురక్షిత భావన మరియు సానుకూల సంబంధాలను ఏర్పాటు చేసి నిలుపుకునే సామర్థ్యం కూడా పెరుగుతుంది.[45] పునరుద్ధరణాత్మక పద్ధతులు ఐదు సామాజిక-భావోద్వేగ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి, సాధన చేయడానికి, మరియు బలోపేతం చేయడానికి అనేక అవకాశాలను అందిస్తాయి.[46] సామాజిక-భావోద్వేగ అభ్యాసం, వ్యక్తిగత భద్రత, లింగం మరియు లైంగిక విద్య, మరియు డిజిటల్ భద్రతపై సమావేశాల్లో పునరుద్ధరణాత్మక న్యాయం సూత్రాలను అంతర్భాగంగా చేర్చడం ద్వారా, మరింత సురక్షితమైన తరగతి వాతావరణాలు ఏర్పడతాయి,[45] సహచర మద్దతు బలపడుతుంది, మరియు పాఠ్యక్రమ బోధన జ్ఞానం మరియు క్షేమం రెండింటినీ ప్రోత్సహించేలా మారుతుంది. ఇదే విధంగా బాధ్యత మరియు బాధ్యతాయుత సంస్కృతిని కూడా పెంపొందిస్తుంది.[47]

[43] Roger Weissberg, Joseph A. Durlak, Celene E. Domitrovich, and Thomas P. Gullotta. Why Social and Emotional Learning Is Essential for Students. 2016.
[44] Emotional Safety. National Center on Safe Supportive Learning Environments.
[45] Goldfarb, E. S., & Lieberman, L. D. (2021). Three decades of research: The case for comprehensive sex education. Journal of Adolescent Health, 68(1), 13-27.
[46] Restorative Practices and SEL Alignment. CASEL Guide to Schoolwide SEL 2020. (In collaboration with International Institute for Restorative Practices (IIRP)).
[47] Enfold Proactive Health Trust. Restorative Practices

# సిఫార్సులు

మేము,పరిశోధనలో గుర్తించిన నిర్దిష్ట సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి, పరస్పరం అనుసంధానమైన ఐదు స్థంభాలతో కూడిన ఒక రూపకల్పనను మేము సిఫారసు చేస్తున్నాము. ఈ స్థంభాలు ప్రత్యేక విషయాలుగా కాకుండా, 1 నుండి 12వ తరగతి  వరకు ఉన్న ప్రస్తుత పాఠ్యాంశంలో సజావుగా అనుసంధానించబడ్డ విషయం సంబంధిత విభాగాలుగా ఉద్దేశించబడ్డాయి. ఈ రూపకల్పనను ఆచరణలోకి తీసుకురావడానికి విద్యాశాఖ కీలకమైనది. ఇందుకోసం మేము క్రింది చర్యలను సూచిస్తున్నాము:



## విలువల విద్యా పాఠ్యాంశం (1–10 తరగతులు)

**తరగతులు 1 నుండి 10 వరకు బలపరిచిన విలువల విద్యా పాఠ్యక్రమాన్ని** (లేదా సమానమైన జీవన నైపుణ్యాల విషయాలు) తప్పనిసరిగా అమలు చేయాలి. ఇందులో సామాజిక-భావోద్వేగ అభ్యాసం, లింగ సమానత్వం మరియు లైంగిక విద్య, వ్యక్తిగత భద్రత, మరియు డిజిటల్ క్షేమం వంటి అంశాలను ప్రవేశపెట్టాలి. ఇది ఇప్పటికే ఉన్న విలువల విద్యకు కేటాయించిన సమయం లేదా పాఠ్యాంశ సమయాన్ని వినియోగించుకోవడం ద్వారా అమలవుతుంది. తద్వారా కొత్తగా టైమ్‌టేబుల్ కేటాయింపులు అవసరం లేకుండా ఉంటుంది. ఈ విషయంపై కర్ణాటక రాష్ట్రంలోని విలువల విద్యా (Value Education) ఒక మంచి దృష్టాంత అధ్యయనంగా నిలుస్తుంది.[48]

## లైంగికత విద్య (CSE) అనుసంధానం (6–12వ తరగతులవరకు)

1. **తరగతులు 6–10:** వయస్సుకు తగిన సమగ్ర లైంగికత విద్య(CSE) మరియు లింగ సంబంధిత అంశాలను. (పునరుత్పత్తి అభివృద్ధికే పరిమితం కాకుండా, యుక్తవయసులోజరిగే భావోద్వేగ, లైంగిక, మరియు శారీరక మార్పులు, లింగ ఆధారిత వివక్ష, లింగ ఆధారిత హింస, మరియు లింగ మార్పిడి చెందిన వారిఅనుభవాలు వంటి విస్తృత అంశాలను ప్రస్తుత మూలా విషయాలో నవీకరించాలి మరియు చేర్చాలి.
2. **తరగతులు 11–12:** తరగతులు 11 మరియు 12 కోసం ప్రత్యేకమైన, స్వతంత్రంగా రూపకల్పన చేసిన, మరియు సమగ్ర లైంగిక విద్యా పాఠ్యక్రమాన్ని అభివృద్ధి చేయాలి. ఈ పాఠ్యక్రమం బాధ్యతాయుత పునరుత్పత్తి మరియు లైంగిక ఆరోగ్యం, సమ్మతి యొక్క సంక్లిష్టతలు, లింగ గుర్తింపు, విభిన్న సంబంధాలు, మరియు కిశోరులకు అవసరమైన జీవన నైపుణ్యాలు వంటి కీలక అంశాలను లోతుగా వివరిస్తుంది. ఈ సమన్వయం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, లింగ మార్పిడి చెందిన వారి-సమావేశక CSE తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా అనుసరిస్తుంది. అంతేకాక, యునెస్కో యొక్క టెక్నికల్ గైడెన్స్ వంటి గ్లోబల్ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా కిశోరుల ఆరోగ్య విద్యను ప్రోత్సహిస్తుంది. ఈ తరహా సమన్వయానికి జార్ఖండ్ రాష్ట్రంలోని ఉడాన్ (UDAAN) పథకం ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తుంది.[49]

## అన్ని పాఠశాల అభ్యాసాలలో పునరుద్ధరణ విధానం

ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు, పాఠశాల స్థాయి విధానాలు (వేధింపు నిరోధం, పాఠశాల ఆధారిత లైంగిక హింస), మరియు క్రమశిక్షణా రూపకల్పనలో పునరుద్ధరణాత్మక విధానాలను స్వీకరించి అంతర్భాగంగా చేర్చాలి. ఇందులో భాగంగా, సిబ్బంది అందరికీ పునరుద్ధరణాత్మక భాషను వినియోగించడంలో శిక్షణ ఇవ్వాలి, అలాగే సంఘర్షణ పరిష్కారం మరియు సముదాయ నిర్మాణం కోసం పునరుద్ధరణాత్మక సంఘాలు నిర్వహించాలి. ఇది ఒక కార్యక్రమాత్మక మరియు బోధనా దృక్పథ మార్పు. ఇప్పటికే ఉన్న వనరులను ఉపయోగిస్తూ, సిబ్బంది విద్యార్థులతో పరస్పరం వ్యవహరించే విధానాన్ని మార్చడం ద్వారా, క్రమశిక్షణ సమస్యలు తగ్గి, మరింత సురక్షితమైన పాఠశాల వాతావరణం ఏర్పడుతుంది.

[48] Vyas, A. (2025). Karnataka's new textbook takes on bullying, body shaming, and stereotypes. The Times of India.
[49] Centre for Catalyzing Change (C3). (2019, September). UDAAN: Adolescence education program, Jharkhand: In school. At scale.

## డిజిటల్ మద్దతు కోసం చాట్బాట్ అనుసంధానం

రాష్ట్ర ఆన్‌లైన్ విద్యా వేదికలైన మన టీవీ (Mana TV), అధికారిక విద్యా పోర్టల్స్ వంటి వాటిలో, సురక్షితమైన కృత్రిమ మేధస్సు (AI) ఆధారిత చాట్‌బాట్‌ను సమన్వయం చేయాలి. పిల్లలు మరియు కిశోరులు రోజువారీగా డిజిటల్ వేదికలతో ఎక్కువగా నిమగ్నమై ఉండడం పెరుగుతూ వస్తుందిఈ పరిస్థితి, లింగం, లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, భద్రత, మరియు డిజిటల్ ప్రమాదాలకు సంబంధించిన ఆందోళనలపై వయస్సుకు అనుగుణమైన, ఖచ్చితమైన సమాచారం మరియు ప్రాథమిక మద్దతు పొందేందుకు సాంకేతికతను వినియోగించుకునే అవకాశాన్ని అందిస్తుంది.ఈ చాట్‌బాట్ శిక్షణ పొందిన కౌన్సిలర్ల మద్దతుతో పనిచేస్తూ, 24/7 గోప్యమైన ట్రయాజ్ ఆధారిత సహాయాన్ని అందిస్తుంది. అవసరమైన సందర్భాలలో, ఇది చైల్డ్‌లైన్ (1098), షీ టీమ్స్, మరియు భారోసా కేంద్రాలు వంటి తెలంగాణలో ఇప్పటికే ఉన్న డిజిటల్ భద్రతా సహాయ కార్యక్రమాలకు నేరుగా సిఫార్సు మార్గాలను కూడా అందిస్తుంది.

ఇది ఇప్పటికే ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని, విద్యార్థుల మద్దతుకు విస్తరించగల, తక్కువ ముద్ర వేయబడే ప్రవేశ ద్వారాన్ని అందిస్తుంది.

## సమగ్ర ఉపాధ్యాయ ప్రశిక్షణ

**తరగతులు 1 నుండి 12 వరకు అందరు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు బోధనేతర సిబ్బందికి వ్యవస్థాత్మకంగా, దశలవారీగా, తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడానికి పెట్టుబడి పెట్టాలి.**

ఈ శిక్షణలో క్రింది అంశాలు ఉండాలి:

- ఐదు స్థంభాలకు సంబంధించిన పాఠ్య విషయాలు
- పునరుద్ధరణాత్మక న్యాయ విధానాల సదుపాయ నైపుణ్యాలు
- తీర్పులేని, సమావేశక తరగతి వాతావరణాన్ని నిర్మించే పద్ధతులు (ప్రత్యేకించి లింగ వైవిధ్యం కలిగిన మరియు ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల కోసం)
- పోక్సో చట్టం కింద తప్పనిసరి నివేదిక విధానాలు మరియు మానసిక ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన సిఫార్సు వ్యవస్థలు

ఈ వ్యవస్థాపరమైన విద్యా మార్పుద్వారా రాష్ట్రం సంబంధిత సుప్రీం కోర్టు మరియు చట్టపరమైన ఆదేశాలను పాటించే సమయములోనే NEP, POCSO చట్టం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 కింద తన బాధ్యతలను నెరవేర్చడమే కాకుండా, SDG 3 (ఆరోగ్యం), SDG 4 (నాణ్యమైన విద్య), SDG 5 (లింగ సమానత్వం) సాధన దిశగా పురోగతి సాధిస్తుంది.

### పరిమితులు మరియు అవకాశాలు

ఈ వివరణ పూర్తిగా తెలంగాణ విద్యాశాఖ యొక్క సంస్థాగత అధికార పరిధి (పాఠ్యక్రమం, శిక్షణ, పాఠశాల విధానాలు)పై మాత్రమే దృష్టి సారిస్తుంది. రాష్ట్ర ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, లేదా పోలీసింగ్ రంగాలలో మార్పులను ఇది ప్రతిపాదించదు. ప్రధాన పరిమితి సున్నితమైన అంశాలను బోధించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యం మరియు సిద్ధతలో ఉంది. దీనిని తప్పనిసరి, లోతైన శిక్షణ మరియు బోధనా మద్దతు ద్వారా పరిష్కరించవచ్చని ఈ వివరణ సూచిస్తోంది.

## మార్పు సిద్ధాంతం

| సమస్య | జోక్యం | ఆశించబడిన ఫలితం | దీర్ఘకాలిక ప్రభావం |
|---|---|---|---|
| చిన్నచిన్నగా, విడివిడిగా ఉన్న దృష్టికోణం; సున్నితమైన విషయాలపై సామాజిక కళంకం ❯ | పాఠ్య ప్రణాళిక అనుసంధానం (5 స్తంభాలు) & ఉపాధ్యాయ ప్రశిక్షణ. ❯ | వయసుకు తగిన , ఖచ్చితమైన జ్ఞానం; పిల్లల్లో స్వీయ సామర్థ్యం మరియు దృఢత్వం పెరుగడం. ❯ | కౌమారదశ గర్భధారణలు మరియు బాల్య వివాహాల తగ్గింపు; విద్యా సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనుట మెరుగుపడడం మరియు డ్రాప్‌అవుట్ రేట్లు తగ్గడం. |
| దండనా పరమైన క్రమ శిక్షణ; హానికి (బెదరింపు , పాఠశాల సంబంధిత లింగధారిత హింస SRGBV) బాధ్యత వహించే వ్యవస్థ లేకపోవడం. ❯ | పునరుద్ధరణ న్యాయ బోధన విధానం ప్రవేశ పెట్టడం. ❯ | సురక్షితమైన పాఠశాల వాతావరణం; సహానుభూతి పెరుగుదల. విద్యార్థులు బాధ్యత తీసుకోవడం మరియు జరిగిన హానిని సరిచేయడం నేర్చుకుంటారు. ❯ | బెదరింపు మరియు SRGBV (లింగ ఆధారిత పాఠశాల సంబంధిత హింస) లో తగ్గింపు; మానసిక ఆరోగ్య సూచికల్లో మెరుగుదల; యదార్థంగా అందరిని కలుపుకుపోయే పాఠశాల వాతావరణాల ఏర్పాటు కావడం. |
| పెరుగుతున్న సైబర్ ప్రమాదాలు; మానసిక ఆరోగ్య ఆందోళనలు. ❯ | డిజిటల్ శ్రేయోభివృద్ధి & చాట్‌బాట్ అనుసంధానం . ❯ | విద్యార్థులు సురక్షితమైన, దృఢత్వం కలిగిన డిజిటల్ పౌరులుగా మారతారు; సహాయానికి వెంటనే, (అనామకమైన) ప్రవేశం లభిస్తుంది. ❯ | ఆన్‌లైన్ లైంగిక వేదింపు మరియు సైబర్ బెదరింపు సంఘటనల్లో తగ్గుదల; మరింత బలమైన మానసిక-సామాజిక సహాయ వ్యవస్థ ఏర్పడుతుంది . |

## అనుబంధం ఏ

## రాజ్యాంగ మరియు చట్టపరమైన రూపకల్పన (అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్ర విధానాలు)

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| రాజ్యాంగ సంబంధమైన | అధికరణం 15(1) & 15(3) (వివక్ష నిషేధం) | లింగ ఆధారిత వివక్షను నిషేధిస్తుంది; మహిళలు మరియు పిల్లల కోసం ప్రత్యేక నిబంధనలను అనుమతిస్తుంది. | పిల్లల కోసం రక్షణాత్మక మరియు విద్యాపరమైన చర్యలకు మద్దతు ఇస్తుంది. |
| | అధికరణం 21 (జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు) | విద్యా హక్కు, గౌరవంతో జీవించే హక్కు, గోప్యత హక్కు, శరీర స్వయంప్రతిపత్తి హక్కు, మరియు లైంగిక హింస నుండి విముక్తి పొందే హక్కును కలిగి ఉంటుంది. | విద్య రాజ్యాంగ హక్కు మరియు లైంగిక శ్రేయోభివృద్ధికి సంబంధించిన రాజ్యాంగపరమైన హక్కుకు పునాదిని అందిస్తుంది; లైంగిక హింసను, జీవించే హక్కు ఉల్లంఘన అని స్థాపిస్తుంది. |
| | అధికరణం 19(1)(a) (వాక్ స్వాతంత్ర్యం మరియు భావప్రకటనా స్వేచ్ఛ హక్కు) | వ్యక్తి తన గుర్తింపును వ్యక్తపరచుకునే హక్కును మరియు సమాచారాన్ని పొందే హక్కును మద్దతు ఇస్తుంది. | లింగ గుర్తింపు మరియు లైంగికధోరణిని వ్యక్తపరచుకునే హక్కును, అలాగే లైంగికత మరియు ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని పొందే హక్కును సమర్థిస్తుంది. |
| | అధికరణం14 (చట్టం ముందు సమానత్వం) | చట్టం కింద సమాన రక్షణకు హామీ ఇస్తుంది. | లింగ ఆధారిత హింసను ఎదుర్కొనేందుకు మరియు బాధితులకు న్యాయం కల్పించేందుకు అత్యంత అవసరమైనది. |
| | అధికరణం39 (e), (f) (రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు) | పిల్లలను దుర్వినియోగం నుండి రక్షించేందుకు మరియు వారి ఆరోగ్యకరమైన అభివృద్ధిని నిర్ధారించేందుకు రాష్ట్రాన్ని నిర్దేశిస్తుంది. | పిల్లలను రక్షించడం మరియు వారి ఆరోగ్యకరమైన వృద్ధిని ప్రోత్సహించడం రాష్ట్ర బాధ్యతగా నిర్ధారిస్తుంది |
| | అధికరణం 51A (e) & (h) (ప్రాథమిక విధులు ) | మహిళలను అవమానించే ఆచారాలను వదిలివేయాలని మరియు శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలని పౌరులను ప్రోత్సహిస్తుంది. | లింగం మరియు లింగత్వం గురించి గౌరవప్రదమైన మరియు విచారణ ఆధారిత ఆలోచనను అభివృద్ధి చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది |
| అంతర్జాతీయ | జనాభా మరియు అభివృద్ధి పై ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సదస్సు (ICPD), 1994 | భారత్ దేశంతో సహా సభ్య దేశాలు, కిశోరుల లైంగిక మరియు పునరుత్పత్తి హక్కులను ధృవీకరించాయి. | ప్రభుత్వాన్ని ఉచిత మరియు తప్పనిసరి సమగ్ర లైంగిక విద్య (CSE) అందించాల్సిన బాధ్యతకు కట్టుబరుస్తుంది. |
| | శిశు హక్కులపై ఐక్యరాజ్యసమితి ఒప్పందం (UNCRC), 1989 | రాష్ట్రాలను "పిల్లల అత్యుత్తమ ప్రయోజనాలను" రక్షించడానికి మరియు లైంగిక దుర్వినియోగంతో సహా అన్ని రకాల హింస నుండి వారిని రక్షించడానికి కట్టుబరుస్తుంది. | పిల్లలను రక్షించడానికి సమగ్ర విద్య ద్వారా బలోపేతం చేయబడిన ఒక ప్రపంచ బాధ్యతను స్థాపిస్తుంది. |
| | భారత రాజ్యాంగం అధికరణం 51(c), 253, మరియు 73 & అంతర్జాతీయ చట్టం | అంతర్జాతీయ చట్టాన్ని గౌరవించాలని భారత్ కునిర్దేశిస్తుంది మరియు సూచిస్తుంది. అంతర్జాతీయ నిర్ణయాలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి కార్యనిర్వాహక చర్య తీసుకునే అధికారాన్ని ఇస్తుంది. | అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చడానికి భారతదేశం యొక్క అర్ధ సమాఖ్య నిర్మాణాన్ని అధిగమిస్తుంది, ఆరోగ్యం మరియు విద్యతో ముడిపడివున్న కార్యక్రమాలను దేశవ్యాప్తంగా చేయడానికి సహాయం అందిస్తుంది. |

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| జాతీయ | సెక్షన్ 29, పిల్లలకు ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు (RTE) చట్టం, 2009 | "భయం, ఆగాథం మరియు ఆందోళన లేని" వాతావరణంలో "పిల్లల సర్వతోముఖాభివృద్ధి "ని నిర్ధారించే విద్యా పాఠ్యక్రమాని పెట్టాలని ఆదేశిస్తోంది. | సురక్షితమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారించడానికి అవసరమైన రక్షణాత్మక విద్య కోసం చట్టపరమైన ముందస్తు చర్యల ఆవశ్యకతను సృష్టిస్తుంది. |
| | పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించే చట్టం (POCSO), 2012 | పిల్లలపై లైంగిక దాడిని నిర్వచిస్తుంది మరియు నేరాలను నివేదించాల్సిన బాధ్యతను విధిస్తుంది. | దురుపయోగం జరిగాక న్యాయం కోసం ఒక రూపకల్పనను అందిస్తుంది; సమగ్ర లైంగికత విద్య / వ్యక్తిగత సురక్షిత విద్య (CSE/PSE) పిల్లలు ఈ నివేదించే వ్యవస్థలను ఉపయోగించేలా శక్తివంతం చేస్తుంది. |
| | పాఠశాల ఆరోగ్య మరియు శ్రేయోభివృద్ధి కార్యక్రమం (SHWP) | అభిదాయక "ఆరోగ్య మరియు శ్రేయోభివృద్ధిరాయబారుల" ద్వారా విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం, శ్రేయోభివృద్ధి మరియు విద్యా ఫలితాలను ప్రోత్సహిస్తుంది. | భావనాత్మక శ్రేయోభివృద్ధి , లింగ సమానత్వం, మాదకద్రవ్య దుర్వినియోగ నిరోధం, మరియు ప్రజ్ఞాన ఆరోగ్యం వంటి విషయాలను వ్యాపిస్తుంది . |
| | రాష్ట్రీయ కిశోర ఆరోగ్య కార్యక్రమం (RKSK) | భారతదేశంలో ఇది మొదటి సమగ్ర కిశోర ఆరోగ్య కార్యక్రమం, ఇది సాంప్రదాయ లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మించి ఆరోగ్యాభివృద్ధి దృక్పథాన్ని అనుశాసిస్తుంది. | సహవిద్యార్థులు మరియు ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించి, పోషణ, మానసిక ఆరోగ్యం, హింస మరియు మాదకద్రవ్య దుర్వినియోగ సమస్యలను పరిష్కరించడమే దీని లక్ష్యం. |
| | బేటీ బచావో బేటీ పాడవో (BBBP) పథకం | చిన్నారి లైంగిక నిష్పత్తి (CSR) తగ్గుదలకు పరిష్కారం చూపడానికి మరియు బాలికల విద్యా మరియు సాధికారతను ప్రోత్సహించడానికి మూడు మంత్రిత్వశాఖలతో కలిసి చేసే ప్రయత్నం. | పుట్టిన సమయపు లైంగిక నిష్పత్తి (SRB)ని మెరుగుపరచడం మరియు మాధ్యమిక విద్యలో బాలికల నమోదు పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. |
| | మిషన్ శక్తి | మహిళలను సమగ్రంగా శక్తివంతం చేయడం, వారి సురక్షిత , భద్రత మరియు గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా రూపొందించిన సమగ్ర, సమన్వయ ఆధారిత మిషన్. | సురక్షిత విభాగాలైన వన్ స్టాప్ సెంటర్లు మరియు హెల్ప్లైన్లను అల్లాగే సాధికారత ఉపక్రమాలైన నైపుణ్యాభివృద్ధి మరియు ఆర్థిక చేరితను సమైక్య పరుస్తుంది. |
| | మిషన్ వాత్సల్య | దుర్బలమైన పరిస్థితుల్లో ఉన్న పిల్లలకు సమగ్ర జాగ్రత్త ,రక్షణ మరియు పునరావాసం అందించడం, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం. | చట్టానికి అనుగుణంగా ఉండి, సంస్థలు తీసుకోవలసిన జాగ్రత్తలు , అత్యవసర సేవలను అందిచడం, సామర్థ్య నిర్మాణం మరియు సామాజిక భాగస్వాయమంపై దృష్టి కేంద్రీకరిస్తుంది |
| | చైల్డ్లైన్ 1098 | ఆపదలో ఉన్న పిల్లలకు భారతదేశంలోని మొదటి 24 గంటల, ఉచిత టెలిఫోన్ సేవ, మిషన్ వత్సల్యతో సమన్వయం చేయబడినది. | అత్యవసర ప్రతిస్పందన, రక్షణ చర్యలను అందిస్తుంది మరియు పిల్లలను అవసరమైన జాగ్రత్తలు, చట్టపరమైన, మరియు సలహా సేవలకు అనుసంధానిస్తుంది . |
| | కిశోర బాలికల కోసం పథకం (SAG) - సబ్లా యోజన | కిశోర బాలికల పోషణ మరియు ఆరోగ్య స్థాయిలను మెరుగుపరచడం, మరియు అవసరమైన జీవన నైపుణ్యాలను అందించడం దీని లక్ష్యం. | పాఠశాల బయట ఉన్న బాలికలపై దృష్టి కేంద్రీకరించి వారికి అదనపు పోషణ, ఆరోగ్య తనిఖీలు, జీవన నైపుణ్యాల శిక్షణ మరియు వృత్తి శిక్షణను అందిస్తుంది. |

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| జాతీయ | కిశోరి శక్తి యోజన (KSY) | నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడంను లక్ష్యంగా పెట్టుకుని పోషణ మరియు లింగ సంబంధ ప్రతికూలతలను పరిష్కరించడం ద్వారా కిశోర బాలికల సాధికారత సాధించడం. | కిశోర బాలికల కోసం ఆరోగ్య అవగాహన, శుచిత్వం, మరియు వృత్తి నైపుణ్య శిక్షణను ప్రోత్సహిస్తుంది. |
| | జాతీయ ఆరోగ్య విధానం 2017 | మానసిక ఆరోగ్యంతో పాటు కిశోర మరియు పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలకి ప్రాధాన్యత ఇస్తుంది. | పాఠశాల ఆరోగ్య కార్యక్రమాలపై ప్రాధాన్యత ఇస్తుంది , ఆరోగ్యం మరియు శుచిత్వాన్ని పాఠశాల పాఠ్యఅంశాలు సమైక్య పరుచుతుంది ఈ విధానం, సాంకేతికత దుర్వినియోగం వల్ల సంభవించే మానసిక సమస్యలను సూచిస్తుంది. ఇది కిశోరులపై ప్రభావం చూపే ఆధునిక సమస్యలపై అవగాహన కలిగి ఉండడాన్ని తెలియజేస్తుంది. |
| | జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం (NACP) | కిశోరులకు HIV/AIDS నిరోధం మరియు లైంగిక ఆరోగ్యంపై శిక్షణ ఇవ్వడం. | HIV వ్యాప్తిని ఎదుర్కోవడానికి ప్రవర్తన మార్పు, లక్ష్యితమైన జోక్యాలు, మరియు కళంకం తగ్గింపుపై దృష్టి కేంద్రీకరించబడింది. |
| | రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ (2023) | బాలికా విద్యార్థులను ఆత్మరక్షణ నైపుణ్యాలతో శక్తివంతం చేయడం లక్ష్యం. | వ్యక్తిగత రక్షణ మరియు అవగాహన కోసం జూడో, కరాటే వంటి యుద్ధకళల్లో తర్ఫీదును అందిస్తుంది. |
| | జాతీయ విద్యా విధానం, 2020 | సమగ్ర అభివృద్ధికిఅవసరమైన, పరిస్తుతులనుబట్టి సులభంగా మార్చుకోగల, బహుళ విషయాల పాఠ్యక్రమాన్ని ప్రోత్సహిస్తుంది. | రాష్ట్రాలు మరియు స్థానిక సమాజ సంస్థల భాగస్వామ్యంతో, విద్యలో లింగ సమానత్వాన్ని సాధించడానికి లింగాన్ని సమగ్ర ప్రాధాన్యతగా తీసుకునే విధానాన్ని జాతీయ విద్యా విధానం NEP సూచిస్తుంది. అందరి బాలికలకు మరియు లింగ మార్పిడి చెందిన విద్యార్థులకు సమానమైన నాణ్యత ఉన్న విద్యను అందించే దేశ సామర్థ్యాన్ని నిర్మించడానికి విశేషంగా బాలికలు మరియు లింగ మార్పిడి చెందిన విద్యార్థుల కోసం లింగ సమ్మిళిత నిధి (GIF) ఏర్పాటు చేస్తుంది. |

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| రాష్ట్రం (తెలంగాణ) | తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TGSWREIS) | అణగారిన వర్గాల నుండి వచ్చిన విద్యార్థుల సంక్షేమాన్ని మెరుగుపరచి, భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయడానికి జీవన నైపుణ్య కార్యక్రమాలు మరియు ప్రాజెక్ట్ మిత్రాను అమలు చేస్తుంది. | ప్రభుత్వ విద్యా రంగంలో దేశంలోనే తొలి 'లైఫ్ స్కిల్స్ స్టూడియో'గా నిలిచింది. జీవన నైపుణ్యాలు మరియు స్వీయ రక్షణ పద్ధతులను చేర్చాలని భాగస్వాములు కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. |
| | తెలంగాణ షీ టీమ్స్ | మహిళలు మరియు పిల్లల భద్రతపై దృష్టితో ప్రజా ప్రదేశాల్లో లైంగిక వేధింపులు మరియు వేధింపులను ఎదుర్కొనే వినూత్న కార్యక్రమం. | "గుడ్ టచ్, బ్యాడ్ టచ్" తరగతులు సహా బాల భద్రతా విద్యను నిర్వహించి, సాంకేతికతను ఉపయోగించి భద్రతను నిర్ధారిస్తుంది. |
| | ఎన్‌ఫోల్డ్ ఇండియా లైంగికత మరియు సురక్షిత విద్యా కార్యక్రమం | పాఠశాలల కోసం లింగ సమానత్వం, లైంగికత మరియు వ్యక్తిగత సురక్షితపై సమగ్ర పాఠ్యాంశాన్ని అభివృద్ధి చేసిన ప్రభుత్వేతర సంస్థ. | .విద్యార్థులు మరియు ఇతర పాఠశాల భాగస్వాముల కోసం వ్యక్తిగత భద్రత, లింగ సమానత్వం, లైంగిక విద్య మరియు బెదరింపు నివారణపై దృష్టి సారిస్తుంది. |
| | రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన బాల సురక్షిత మార్గదర్శకాలు (2022) | పిల్లలను హాని, దుర్వినియోగం మరియు శోషణ నుండి రక్షిస్తూ సురక్షిత పాఠశాల వాతావరణాన్ని నెలకొల్పడం లక్ష్యం. | పాఠశాలల్లో బాల రక్షణ కోసం మార్గదర్శకాలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో పాఠశాల బస్సుల్లో CCTV కెమెరాలు మరియు GPS వ్యవస్థలు, అలాగే, కమిటీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు కూడా ఉంటాయి. |
| | సేఫ్టీ క్లబ్‌లు (2022) | అవగాహన పెంచడం ద్వారా పాఠశాలలు మరియు కళాశాలల్లో, ముఖ్యంగా బాలికల సురక్షితను మెరుగుపరచడం లక్ష్యం. | "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్", మొబైల్ ఫోన్ వినియోగం మరియు పోక్సో చట్టం సహా చట్టపరమైన అవగాహనపై దృష్టి సారిస్తుంది. |
| | చెలిమి (2023) | విద్యార్థుల సమగ్ర సంక్షేమం మరియు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం లక్ష్యం. | డిల్లీ హ్యాపీనెస్ కరిక్యులం ఆధారంగా మైండ్‌ఫుల్‌నెస్పై దృష్టి సారిస్తుంది, భావోద్వేగ అవగాహన మరియు సామాజిక నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. |
| | పోక్సో పై చైతన్యం (2024) | పిల్లలు మరియు కిశోరుల్లో లైంగిక దుర్వినియోగం మరియు పోక్సో చట్టంపై అవగాహన పెంచడం లక్ష్యం. | నివేదికలకు ప్రోత్సాహం ఇవ్వడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" పై విద్యను అందిస్తుంది. |
| | బాలిక సాధికారత క్లబ్‌లు (2025) | పాఠశాలల్లో క్లబ్‌ల స్థాపన ద్వారా కిశోర బాలికలకు సాధికారత కల్పించడం లక్ష్యం. | నాయకత్వం, ఆరోగ్య అవగాహన మరియు సామాజిక మద్దతు నిర్మాణం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. |

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| చట్టపరమైన | సుక్దేబ్ సహా వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (2025) | కోర్టు జీవన హక్కు (ఆర్టికల్ 21)లో మానసిక ఆరోగ్య హక్కు కూడా అంతర్భాగమని స్పష్టంగా ప్రకటించింది.<br><br>పాఠశాలలు ఇకపై కేవలం విద్యను అందించే సంస్థలు మాత్రమే కాకుండా, విద్యార్థుల మానసిక సమగ్రతను చట్టపరంగా పరిరక్షించాల్సిన బాధ్యత వహించే సంస్థలుగా మారాలి.<br><br>ఈ తీర్పు విద్యార్థుల ఆత్మహత్యలను "వ్యక్తిగత వైఫల్యం" నుండి "నిర్మాణాత్మక హింస"గా చూసే దృక్పథానికి మార్పు తీసుకొచ్చింది.<br><br>భద్రత అన్నది సమానంగా ఉండదని, LGBTQ+ వ్యక్తులు, SC/ST/OBC సముదాయాలు మరియు వికలాంగులు అధిక ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని తీర్పు గుర్తించింది. | LGBTQ+ సముదాయాల విద్యార్థులతో సున్నితంగా వ్యవహరించేందుకు బోధనా మరియు బోధనేతర సిబ్బందికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలని మార్గదర్శకాలు ఆదేశిస్తున్నాయి.<br><br>ఓరియంటేషన్ కార్యక్రమాల్లో "జీవన నైపుణ్యాల విద్య"ను సమన్వయం చేయాలని తీర్పు నిర్దేశించింది.<br><br>100 మందికి పైగా విద్యార్థులు ఉన్న ఉన్నత విద్యా సంస్థలు అర్హత కలిగిన పూర్తి-కాల సలహాదారులని మరియు మానసిక నిపుణులను నియమించాలి.<br><br>సంస్థలు క్యాంపస్ అంతటా మరియు తమ వెబ్‌సైట్లపై Tele-MANAS (జాతీయ మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్) అలాగే స్థానిక సంక్షోభ కేంద్రాల సంప్రదింపు వివరాలను స్పష్టంగా, గణనీయంగా ప్రదర్శించాలి. |
| | కావ్య ముఖర్జీ సహా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు (2025) (తీర్పు పెండింగ్‌లో ఉంది) | పిటిషనర్ వాదన ప్రకారం, NCERT మరియు వివిధ SCERTలు పాఠశాల పాఠ్యాంశాలలో సమగ్ర లైంగిక విద్య (CSE) అమలు చేయడంలో విఫలమయ్యాయి. ఈ విఫలత NALSA మరియు Society for Enlightenment తీర్పుల ద్వారా నిర్దేశించిన న్యాయ ఆదేశాలకు ప్రత్యక్ష ఉల్లంఘనగా నిలుస్తుందని పిటిషన్ పేర్కొంది. అదేవిధంగా, లింగ మార్పిడి చెందిన వారి చట్టం, 2019 లోని సెక్షన్ 2(d) మరియు 13 కింద ఉన్న చట్టబద్ధ ఆదేశాలను ఉల్లంఘించడమైందని, ఇవి సమగ్ర విద్యను స్పష్టంగా నిర్దేశిస్తున్నాయని వాదించింది. | ఈ కేసులో అనుకూల తీర్పు వస్తే, NCERT మరియు SCERTలకు వారి పాఠ్యాంశాలను సమూలంగా పునఃసమీక్షించాల్సిందిగా ఆదేశాలు జారీ చేయబడతాయి. |
| | సొసైటీ ఫర్ ఎన్‌లైట్‌న్మెంట్ అండ్ వాలంటరీ యాక్షన్ & అనదర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా & ఇతరులు (2024) | రాష్ట్రం బాల్య వివాహం అనే సామాజిక దుష్ప్రవర్తన నుండి పిల్లలను రక్షించాల్సిన బాధ్యతను కేవలం శిక్షాత్మక చట్టాల ద్వారానే పూర్తి చేయలేదు. దీనికి ముందస్తు, నిరోధక చర్యలతో కూడిన క్రియాశీల దృక్పథం అవసరం.<br>కోర్టు బాల్య వివాహాన్ని ఆర్టికల్ 21 యొక్క ప్రత్యక్ష ఉల్లంఘనగా స్పష్టంగా అనుసంధానించింది. ఇది పిల్లల వ్యక్తిగత స్వాయత్తత, శారీరక సమగ్రత, మానసిక మరియు శారీరక ఆరోగ్య ప్రాప్యతను నిరాకరిస్తుందని, వారు సిద్ధంగా లేని పెద్దల పాత్రల్లోకి బలవంతంగా నెట్టేస్తుందని పేర్కొంది. | కోర్టు రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు పాఠశాల పాఠ్యాంశాలలో సమగ్ర లైంగిక విద్య (CSE)ను సమన్వయం చేయాల్సిందిగా స్పష్టమైన, నిస్సందేహ ఆదేశాలను జారీ చేసింది. |

| ఆదేశం | నిబంధన | ప్రధాన సూత్రం(లు) | ఔచిత్యం |
|---|---|---|---|
| చట్టపరమైన | నవతేజ్ సింగ్ జోహార్ & ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2018) | సంవిధాన నైతికత యొక్క ప్రాధాన్యత | పాఠ్యాంశాల విషయసూచిక సమానత్వం మరియు వివక్షారహితత్వం అనే సంవిధాన సూత్రాలపై ఆధారపడాలి; వివక్షకు దారితీసే సామాజిక, సాంస్కృతిక లేదా మతపరమైన ఆచారాలపై కాదు. |
| | | లైంగిక దిశలో గౌరవం మరియు గోప్యత హక్కు | విద్యా వనరులు వివిధ లైంగిక దిశలను మానవ గుర్తింపులో సహజమైన భిన్నత్వాలుగా చూపించాలి; అవమానకరమైన లేదా ముద్ర వేయించే విషయాలు ఉండకూడదు. |
| | నాల్సా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2014) | లింగ స్వీయ గుర్తింపు హక్కు | పాఠ్యాంశాలు కఠిన ద్వంద్వ భావనలను దాటి స్వీయ గుర్తింపుతో కూడిన లింగ భావనను గౌరవించాలి. వైద్య మరియు సామాజిక శాస్త్ర పాఠ్యాంశాలు నాన్-బైనరీ గుర్తింపులను రోగాలుగా చూపించకూడదు. |
| | | ‘లింగం’ ఆధారంగా వివక్ష నిషేధం లింగ గుర్తింపును కూడా కలిగి ఉంటుంది | వృత్తిపరమైన శిక్షణలో ఉద్యోగం, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి అన్ని రంగాల్లో ల్రింగ మార్పిడి చెందిన వ్యక్తులపై వివక్షను నివారించే అంశాలు ఉండాలి. |
| | | లింగ వ్యక్తీకరణ స్వేచ్ఛ | విద్యా సంస్థలు సమగ్ర క్యాంపస్ విధానాలు మరియు సున్నితమైన పాఠ్యాంశాల ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు భయంలేకుండా తమ లింగ గుర్తింపును వ్యక్తపరచగల వాతావరణాన్ని సృష్టించాలి. |
| | | రాష్ట్రం యొక్క సానుకూల బాధ్యతలు | ఇది రాష్ట్ర నియంత్రిత విద్యా సంస్థలకు ముద్రలను ఎదుర్కొనే మరియు LGBTQIA+ వ్యక్తి హక్కులు, వాస్తవాలపై విద్యార్థులను అవగాహన కల్పించే పాఠ్యాంశాలను ముందస్తుగా రూపొందించి అమలు చేయాల్సిన సానుకూల బాధ్యతను కల్పిస్తుంది. |

# అనుబంధం బి
## ముఖ్య సమాచారదారుల నుంచి పొందిన అవగాహనలు

ఈ అనుబంధం, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ అధికారులతో నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా పొందిన ముఖ్య నిర్ధారణలను సంక్షిప్తంగా సమర్పిస్తుంది. ఈ ఇంటర్వ్యూలు ప్రభుత్వ పాఠశాల వ్యవస్థలో లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, సమగ్ర లైంగిక విద్య (CSE), మరియు వ్యక్తిగత సురక్షిత శిక్షణ (PSE)పై దృష్టి సారించిన విద్యా కార్యక్రమాల ప్రవేశం మరియు అమలుకు సంబంధించినవిగా ఉన్నాయి.

## 1. సమగ్ర లైంగికత శిక్ష (Comprehensive Sexuality Education – CSE) మరియు వ్యక్తిగత సురక్షిత విద్య (Personal Safety Education – PSE)

ఈ సున్నితమైన అంశాలను ప్రవేశపెట్టడంలో ఖచ్చితమైన నిర్వచనాలు మరియు వ్యూహాత్మకమైన, దశలవారీ విధానం అవసరమని నిపుణులు అంగీకరించారు.

### నిర్వచనాలు మరియు పరిధి

- సమగ్ర లైంగిక విద్య (CSE) మరియు వ్యక్తిగత భద్రత విద్యపై అమలుదారుల మధ్య విభిన్న అవగాహనలు ఉన్నాయని ఇప్పటికే గుర్తింపు ఉంది.
- సమగ్ర లైంగిక విద్య (CSE)కి ప్రారంభ బిందువుగా "లైంగికత" అనే పదాన్ని నేరుగా ఉపయోగించకుండా, శరీర అవగాహన మరియు స్వీయ అవగాహనపై దృష్టి సారించాలనే సూచన ఇవ్వబడింది, ఎందుకంటే "లైంగికత" అనే పదం అసౌకర్యాన్ని కలిగించవచ్చు.
- (CSE) సమగ్ర లైంగిక విద్య మౌలికంగా సమానత్వం అనే రాజ్యాంగ విలువతో అనుసంధానమై ఉంది. అపార్థాలు మరియు పరాయాకరణను నివారించేందుకు, ఇది ఉన్నత విద్యకు ముందే పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టబడాలి.
- పాశ్చాత్య దేశాల (CSE) సమగ్ర లైంగిక విద్య నమూనాలను నేరుగా అనుకరించవద్దని నిపుణులు హెచ్చరించారు. ఇతర ప్రాంతాల్లో సరైన వాటాదారుల భాగస్వామ్యం లేకపోవడం వల్ల ఎదురైన ప్రతిఘటనను వారు ఉదాహరణగా పేర్కొన్నారు. అందుకే, భారతదేశపు సమావేశక పురాణాలు మరియు విలువలను పునాదిగా చేసుకొని కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ప్రతిపాదించారు.

### PSE వ్యక్తిగత సురక్షిత శిక్షణకు సంబంధించిన ముఖ్య అంశాలు మరియు బోధనా విధానం

ఒక చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (CDPO) PSE కోసం కీలకమైన, నిర్దిష్ట అంశాలను వివరించారు:

- **భావోద్వేగ మరియు సామాజిక భద్రత:** సరిహద్దులను గుర్తించడం, భావోద్వేగాలను నియంత్రించడం, మరియు నమ్మదగిన పెద్దల నుంచి సహాయం ఎలా పొందాలో విద్యార్థులకు నేర్పించడం.

- **బైస్టాండర్ విధానం (The Bystander Approach):** హానికర ప్రవర్తనను చూసినప్పుడు సురక్షితమైన, నిర్మాణాత్మక చర్యలు తీసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించడం. ఇందులో జోక్యం చేయడం, దృష్టి మళ్లించడం, అధికారుల సహాయం కోరడం, లేదా ఆలస్యంగా బాధితుడికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలు ఉన్నాయి.
- • **సైబర్ భద్రత:** ఆన్‌లైన్ గోప్యత, భద్రత, బాధ్యతాయుత ప్రవర్తన, మరియు డిజిటల్ పౌరసత్వంపై అవగాహన.
- • **శరీర భద్రత:** శరీర స్వయంప్రభుత్వం, అనుచిత స్పర్శను గుర్తించడం, మరియు "వద్దు" అని చెప్పే ధైర్యాన్ని పెంపొందించడం.
- • **శారీరక భద్రత:** అత్యవసర పరిస్థితులకు స్పందన, ప్రథమ చికిత్స, మరియు తరలింపు విధానాలపై దృష్టి.
- • ప్రభావవంతమైన బోధనా పద్ధతులు వినియోగించాలి. ఇందులో **పరస్పర ప్రభావశీలా కార్యకలాపాలు, ఆటలు, నిజజీవిత పరిస్థితులపై పాత్రధారణ, సమూహ చర్చలు, మరియు కథన విధానం** ఉన్నాయి.

## 2. లింగ సమానత్వం మరియు వయస్సుకు అనుగుణమైన ప్రవేశం

నిపుణులు, పిల్లల జ్ఞాన మరియు భావోద్వేగ వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని, లింగ విద్యను దశలవారీగా ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు:

- **పునాది దశ (తరగతులు 1–7): లింగ సున్నితత్వం** మరియు **లింగ సమావేశతపై** విద్యతో ప్రారంభించాలని నిపుణులు సూచించారు.
  - **లింగ సున్నితత్వం:** అనుకంపను పెంపొందించడం, పక్షపాతాలను గుర్తించడం, మరియు సమావేశక ప్రవర్తనను ప్రోత్సహించడం. మూస పద్ధతులను ఎదుర్కొనేందుకు **అనుభవాత్మక అభ్యాసాన్ని** వినియోగించడం.
  - **లింగ సమావేశత:** ప్రతి పిల్లవాడు కనిపించబడుతున్నాడు, సురక్షితంగా ఉన్నాడు, విలువ కలిగినవాడిగా భావించబడేలా నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడం. సమావేశక భాషను వినియోగించడం మరియు సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
- **అధునాతన అంశాలు (తరగతి 8 నుండి):** పిల్లల జ్ఞాన మరియు భావోద్వేగ అవగాహన పరిపక్వత సాధించిన తరువాత, హక్కులు, చట్టపరమైన రూపకల్పనలు, మరియు సమాన అవకాశాలపై నిర్మితమైన **లింగ సమానత్వ** విద్యను ప్రవేశపెట్టాలి.

## 3. మానసిక ఆరోగ్యం మరియు అత్యవసర సామాజిక అవసరాలు

జిల్లాలో ప్రస్తుతం ఉన్న సమస్యలు మానసిక ఆరోగ్యం మరియు అధికార సంబంధాలతో ముడిపడి ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు:

- **మానసిక ఆరోగ్యంతో సంబంధం:** లైంగిక ఆరోగ్యం నేరుగా **మానసిక ఆరోగ్యంతో** అనుసంధానమై ఉంది. లైంగిక నేరాలు తరచుగా **సామాజిక ఒత్తిళ్లు మరియు అధికార అసమానతల** నుంచి ఉద్భవిస్తాయి.
- **అత్యవసరదృష్టి అవసరమైన అంశాలు: బాల్య వివాహం, మహిళల ఆరోగ్యం** (ప్రత్యేకించి మాసిక ధర్మం), మరియు బాలురు-బాలికలు ఇద్దరినీ ప్రభావితం చేసే **లైంగిక వేధింపుల** కేసులు కీలక అంశాలుగా ఉన్నాయి.
- **బాడీ షేమింగ్‌ను ఎదుర్కోవడం: శరీర రూపాన్ని అవమానిచ్చేటటువంటి** మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు **అనామక వేదికలను** ఉపయోగించాలనే సిఫార్సు చేయబడింది.

## 4. అమలు సవాళ్లు మరియు పరిష్కార వ్యూహాలు

నిపుణులు ముఖ్యమైన అడ్డంకులను గుర్తించి, ఆచరణయోగ్యమైన మరియు స్థిరమైన పరిష్కారాలను సూచించారు.

### సవాళ్లు మరియు అడ్డంకులు

- **వాటాదారుల ప్రతిఘటన: నిర్ణయాధికారుల అనుమతి** పొందడం, **ముఖ్యంగా తల్లిదండ్రుల మద్దతును** సాధించడం ఒక ప్రధాన సవాలు. ఇది సాధించకపోతే ప్రతికూల స్పందనలు మరియు ప్రతిఘటన ఎదురయ్యే ప్రమాదం ఉంది.
- **విషయవస్తు అభివృద్ధి: ఆసక్తికరంగా ఉండేలా, కానీ వివాదాస్పదంగా కాకుండా వనరులు** రూపొందించడం ఒక పెద్ద సవాలు.
- **ఉపాధ్యాయుల సిద్ధత:** ఈ అంశాలపై చర్చించేందుకు **ఉపాధ్యాయుల సౌకర్య స్థాయి, సిద్ధతను నిర్ధారించడం, అలాగే వారికి ఎదురయ్యే ప్రతిఘటన నుంచి రక్షణ** కల్పించడం అవసరం.
- **తరగతి నిర్వహణ:** సాధారణ తరగతిలో ప్రతి విద్యార్థికి **వ్యక్తిగత శ్రద్ధ** ఇవ్వడం, మరియు పిల్లల విభిన్న నేపథ్యాలను పరిగణనలోకి తీసుకోవడం అమలులో సవాళ్లుగా ఉన్నాయి.

### పరిష్కార మరియు స్థిరత్వ వ్యూహాలు

- **దశలవారీ అమలు:** అమలు **క్రమంగా** జరగాలి.
- **పాఠ్యక్రమ సమన్వయం:** ఉపాధ్యాయుల పనిభారం మరియు వనరుల పరిమితుల దృష్ట్యా, CSEని ప్రత్యేక పాఠ్యాంశంగా కాకుండా, ఇప్పటికే **ఉన్న పాఠ్యక్రమంలో సమన్వయం** చేయాలి.
- **సాంకేతిక వినియోగం:** విద్యార్థుల భాగస్వామ్యానికి మరియు **ఉపాధ్యాయుల అసురక్షిత భావాన్ని** తగ్గించేందుకు AI చాట్‌బాట్‌ల వంటి సాంకేతిక పరిష్కారాలను వినియోగించాలని ప్రతిపాదించారు. గ్రామీణ పాఠశాలల్లో CSE వనరులు అందించేందుకు **ట్యాబ్లెట్ల** వినియోగంపై ప్రభుత్వ అధికారులు అనుకూలంగా ఉన్నారు.
- **కంటెంట్ సహకారం:** సమగ్ర, డిజిటల్, మరియు అంతర్విభాగీయ వనరులు తయారీ కోసం **ఎన్‌జీవోలు** మరియు **కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR)** కార్యక్రమాలను వినియోగించాలని సూచించారు.
- **శిక్షణ మరియు పాలన:** శిక్షణ **మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ (WCD),** మరియు రాష్ట్ర స్థాయి లీగల్ సర్వీసెస్ అథారిటీ (SLSA) వంటి నిర్దిష్ట ప్రభుత్వ నిర్మాణాలపై దృష్టి సారించాలి.
- **స్థిరత్వం: నిరంతర నిధులు** మరియు **వ్యక్తులపై ఆధారపడకుండా** ఉండేందుకు, ఓపెన్-సోర్స్ మరియు కనీస వ్యక్తి ఆధారిత పరిష్కారాలను నిపుణు**లు** ప్రోత్సహించారు.
- **ప్రభావ మాపకం:** ప్రభావాన్ని క్షేత్రస్థాయి అభిప్రాయాలు మరియు **రక్షించబడిన పిల్లల సంఖ్య** లేదా **నివేదించబడిన నేరాల** వంటి పరిమాణాత్మక డేటా ద్వారా అంచనా వేయాలి.

# అనుబంధం సి
## పాఠ్యప్రణాళిక విశ్లేషణ

ఈ అనుబంధం, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర పాఠ్యపుస్తకాల విశ్లేషణలో లభించిన ఫలితాలను సంక్షిప్తంగా అందిస్తుంది. ప్రధానంగా లింగ సమానత్వం, బాలల లైంగిక వేధింపుల గుర్తింపు మరియు నివేదిక, సమ్మతి, ముందస్తు భద్రత నైపుణ్యాలు, మరియు సంబంధిత జీవశాస్త్ర అంశాల వ్యాప్తి పరిమాణం, ముఖ్యాంశాలు, మరియు గుర్తించిన లోపాలపై దృష్టి సారించబడింది (తరగతులు 1–10 ఇంగ్లీష్, EVS, మరియు జీవ శాస్త్రం).

## I. లింగ సమానత్వం (Gender Equity – GE)

విశ్లేషించిన పాఠ్యపుస్తకాలలో లింగ సమానత్వ వ్యాప్తి సాధారణంగా **తక్కువగా లేదా పూర్తిగా లేకుండా ఉంది.** అయితే, కొన్ని తరగతుల్లో స్టీరియోటైప్స్‌ను సవాలు చేసే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి.

### A. ముఖ్యాంశాలు మరియు విజయవంతమైన విఘటనలు:

- తరగతి 1 ఇంగ్లీష్‌లో, సంప్రదాయ లింగ పాత్రలను కొంతవరకు ప్రశ్నించే దృశ్యాలు ఉన్నాయి; ఉదాహరణకు, **సంరక్షకుడి పాత్రలో పురుషులను చూపించడం.**
- తరగతి 3 ఇంగ్లీష్ దృశ్యాలలో లింగ పాత్రలు కొంత విఘటించబడినప్పటికీ, సాధారణంగా పురుషులు కుటుంబాధిపతులుగా, మహిళలు వంటగది పనుల్లో చూపబడుతున్నారు.
- తరగతి 3 EVSలో **కుటుంబ సభ్యుల మధ్య పనులను పంచుకోవడం** ద్వారా లింగ మూస పద్ధతులను సవాలు చేసే ప్రయత్నం ఉంది.
- తరగతి 3 EVSలో **"అందరూ ఒక్కటే మరియు సమానమే"** అనే భావనను స్పష్టంగా చేర్చారు.
- తరగతి 5 EVSలో లింగ సమానత్వం **మోస్తరు** స్థాయిలో జత చేయబడింది.

### B. లోపాలు మరియు సిఫార్సులు:

- **చిత్రాల్లో లింగ పాత్ర మూస పద్ధతులు:** తరగతి 6 ఇంగ్లీష్‌లో క్రీడలలో లింగ ప్రాతినిధ్యం అసమతుల్యంగా ఉంది. ఎక్కువ ఆటల్లో బాలురను చూపగా, బాలికలను వ్యక్తిగత ఆటలకే పరిమితం చేశారు. క్రికెట్ లేదా వాలీబాల్ ఆడుతున్న బాలికల చిత్రాలు చేర్చాలని సిఫార్సు చేయబడింది.
- **ప్రాతినిధ్య లోపాలు:**
    - తరగతి 6 ఇంగ్లీష్‌లో స్వాతంత్ర్య పోరాటంలో పురుషుల త్యాగాలపై దృష్టి సారించిన పాఠంలో మహిళల ప్రాతినిధ్యం **పూర్తిగా లేదు**. మహిళా స్వాతంత్ర్య సమరయోధులకూ సమతుల్య ప్రాతినిధ్యం ఇవ్వాలని సూచించారు.
    - తరగతి 6 ఇంగ్లీష్ పాఠ్యాల్లో క్రికెట్‌ను కేవలం పురుషుల ఆటగా మహిమ పరుస్తున్నారు. మహిళల క్రికెట్ జట్ల ప్రాతినిధ్యం చేర్చాలని సిఫార్సు.
    - తరగతి 7 ఇంగ్లీష్‌లో పురుష యోధులు ఉన్నప్పటికీ, మహిళా యోధుల ప్రాతినిధ్యం లేదు.
    - తరగతి 7 ఇంగ్లీష్ అంతటా **అన్వేషణాత్మక ప్రవర్తన కలిగిన పాత్రలు ఎక్కువగా పురుషులే నాయకత్వం వహిస్తున్నారు.** ఇది బాలికల కుతూహల స్వభావాన్ని తగ్గించే ప్రమాదం ఉంది.

- **సందర్భ స్పష్టత అవసరం:** లింగ పాత్రలను సవాలు చేసే విధానం (ఉదా: తరగతి 3 EVSలో పనుల విభజన) కొన్నిసార్లు పరిమితంగా భావించబడుతుంది. ఉపాధ్యాయులు సున్నితంగా అర్థం చేసుకోకపోతే, ఇది తిరిగి లింగ పాత్రలను బలపరచే అవకాశం ఉంది.
- మెరుగైన అవగాహన కోసం తటస్థ లింగ పాత్రలను చేర్చాలని సూచించారు; ఉదాహరణకు, మహిళలు/బాలికలు పుస్తకాలు చదవడం, పురుషులు వంట చేయడం లేదా కూరగాయలు తరిగడం వంటి పనులు చేయడం. భారతదేశంలోని గొప్ప మహిళలతో పాటు గొప్ప పురుషుల సమతుల్య ప్రాతినిధ్యం అవసరం.

## II. బాలల భద్రత, రక్షణ, మరియు సమ్మతి

బాలల భద్రత మరియు వేధింపుల గుర్తింపు అంశాల పరిధి తరగతుల మధ్య మారుతూ ఉండటం, క్రమబద్ధత లోపించడం, మరియు కొన్ని ప్రాంతాల్లో స్పష్టత లేకపోవడం కనిపిస్తోంది.

### A. బాలల లైంగిక వేధింపుల గుర్తింపు మరియు నివేదిక

- **గుర్తింపు: దుస్తులు, స్పర్శ, మాట్లాడే నియమాలు** వంటి అంశాలతో సహా CSA గుర్తింపు తరగతి 1 ఇంగ్లీష్, తరగతి 3 ఇంగ్లీష్, మరియు తరగతి 8 ఇంగ్లీష్‌లో మోస్తరు స్థాయిలో ఉంది. ముఖ్యంగా తరగతి 1 మరియు 3లో ఎన్ఫోల్డ్ (Enfold) సంస్థ రూపొందించిన CSA పోస్టర్లు ఉపయోగించబడ్డాయి.
- **నివేదిక:** తరగతి 5 EVSలో CSA నివేదికపై కేవలం **తక్కువ ప్రస్తావన ఉంది.** ఈ అంశానికి స్థానిక భాషల్లో మెరుగైన చిత్రాలు మరియు కళా రూపాలు ఉపయోగించాలని సిఫార్సు చేయబడింది.
- **సందర్భ భద్రత:** తరగతి 3 EVSలో అపరిచితుల నుంచి రక్షణ గురించి చర్చ ఉంది. అయితే, ఎక్కువగా నమోదయ్యే పోక్సో కేసులు కుటుంబ సభ్యుల నుంచే జరుగుతున్నాయనే విషయాన్ని ఈ సందర్భం పరిగణనలోకి తీసుకోవడం లేదని విశ్లేషణ పేర్కొంది.

### B. సమ్మతి (Consent)

- తరగతి 6 ఇంగ్లీష్‌లో సమ్మతి అంశం **పూర్తిగా లేకపోయినదిగా** గుర్తించబడింది.
- ఒక వైద్యుడు ఎవరి చేతిని పట్టుకునే ముందు అనుమతి కోరే దృశ్యాలను చేర్చాలని సిఫార్సు చేశారు. ఇది శరీర **స్వయంప్రభుత్వాన్ని** బలపరుస్తూ, ముందస్తు భద్రత నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది.
- తరగతి 8 జీవ శాస్త్రంలో సమ్మతి మరియు శరీర స్వయంప్రభుత్వం వివరంగా చేర్చబడ్డాయి.

### C. ఎలా సురక్షితంగా ఉండాలి

- అపరిచితుల నుంచి భద్రతపై కవరేజీ తరగతి 6 ఇంగ్లీష్‌లో **తక్కువగా ఉంది.** ఈ కార్యకలాపం తప్పిపోయిన పిల్లలపై ప్రస్తావించినప్పటికీ, భద్రత నైపుణ్యాలపై సమాచారం లేదు. కాబట్టి, భద్రత నైపుణ్యాలను ప్రత్యేక పాఠంగా బోధించాలని సిఫార్సు చేశారు.
- తరగతి 4 EVSలో **తక్కువ స్థాయి,** తరగతి 5 EVSలో **మోస్తరు స్థాయి వ్యాప్తి ఉంది.**
- **వయస్సుకు అనుగుణత:** ఒక కీలక లోపం భద్రతా అంశాలు ప్రవేశపెట్టే సమయం. తరగతి 5 EVSలో ఉన్న విషయాలను పిల్లల ప్రస్తుత సమాచార పరిచయం దృష్ట్యా, తరగతి 1 లేదా 2లోనే ప్రవేశపెట్టాలని సూచించారు.

## III. శరీర అవగాహన మరియు లైంగిక ఆరోగ్యం (జీవ శాస్త్రం)

### A. శరీర సంరక్షణ

- ఈ అంశం తరగతి 7 ఇంగ్లీష్‌లో **తక్కువగా కవర్ చేయబడింది.** పరిశుభ్రతపై పాఠాల్లో వివరించడం ద్వారా శరీర సంరక్షణపై స్పష్టమైన ప్రస్తావన చేయాలని సిఫార్సు చేశారు.
- తరగతి 4 EVSలో శరీర భద్రత **మోస్తరు స్థాయిలో ఉంది.** అయితే, నియమాలను వివరించకుండా కేవలం పాటిస్తే సరిపోతుందని సూచించడం వాస్తవానికి అనుకూలం కాదని విశ్లేషణ పేర్కొంది. ఈ అంశాలను నిజాయితీగా, వయస్సుకు అనుగుణంగా పరిచయం చేయాలని సిఫార్సు చేశారు.

### B. లైంగిక పునరుత్పత్తి మరియు యౌవనం

- **తరగతి 8** జీవ శాస్త్రంలో మానవ **పునరుత్పత్తి వ్యవస్థ భాగాలను** వివరంగా చేర్చారు.
- తరగతి 8 జీవ శాస్త్రంలో **యౌవన దశను** ప్రస్తావిస్తూ, మాసిక ధర్మం, బాల్య వివాహం, మరియు వ్యతిరేక లింగం పట్ల ఆకర్షణ వంటి అంశాలను సహజ జీవ ప్రక్రియలుగా వివరిస్తుంది. **పరిశుభ్రత, PCOS,** మరియు **PCOD** పై కూడా వివరమైన అంశాలు ఉన్నాయి.
- **తరగతి 10** జీవ శాస్త్రంలో **కిశోర తల్లితనం మరియు దాని దుష్పరిణామాలు, మహిళా భ్రూణహత్య, HIV/AIDS, గర్భనిరోధక పద్ధతులు, మరియు లింగ నిర్ధారణ** వంటి ప్రజారోగ్య సంబంధిత అంశాలు ఉన్నాయి.

## IV. సాధారణ లోపాలు

కింది పాఠ్యాంశాలు మరియు తరగతుల్లో విశ్లేషించిన అంశాలపై పూర్తిగా వ్యాప్తి లేదు:

- పర్యావరణ అధ్యయనాలు (EVS)/ విజ్ఞాన్ శాస్త్రం: తరగతులు 6 EVS, 7 EVS, 8 ఫిజిక్స్, 9 ఫిజిక్స్, 9 జీవ శాస్త్రం, 9 EVS, 10 ఫిజిక్స్, మరియు 10 EVS.

భారత దేశంలో లైంగికతపై చర్చలు లేకపోవడం, లింగ ఆధారిత హింస మరియు బాలల లైంగిక దుర్వినియోగం చుట్టూ ఉన్న మౌనం మరియు ఉదాసీనతకు ప్రతిస్పందనగా, ఇద్దరు స్త్రీ వైద్య నిపుణులు (gynaecologists), డా. షైబ్యా సల్డాన్హా మరియు డా. సంగీతా సక్సేనా వారిచే **ఎన్‌ఫోల్డ్ (Enfold)** 2001లో స్థాపించబడింది (2002లో ట్రస్ట్‌గా నమోదు చేయబడింది). పిల్లలకు, తాము విలువైనవారు, తమ హక్కులు గౌరవించబడుతున్నాయి అనే, అలాగే అన్ని లింగాలకు చెందిన వ్యక్తులకు,తాము సాధికారతపొందిన జవాబుదారీతనం ఉన్న, బాధ్యతాగళవారం అనే అనుభూతిని చందెలా చేసే సురక్షితమైన స్థలాలను సృష్టించడానికి ఎన్‌ఫోల్డ్ కృషి చేస్తుంది. వివిధ నేపథ్యల అంతటా క్షేత్ర స్థాయి కార్యక్రమాలు నిర్వహించడం, యూనిసెఫ్ (UNICEF), యునెస్కో (UNESCO), వంటి జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలతో మరియు రాష్ట్ర ప్రభుత్వాలతో అనుబంధం కలిగి ఉండటం, అలాగే న్యాయవాదం చేసే (Advocacy) ద్వారా ఈ లక్ష్యాలను సాధిస్తోంది.

- **ఎన్‌ఫోల్డ్ యొక్క; ప్రివెన్షన్ మరియు సువిధా ప్రాజెక్ట్ టీమ్** పిల్లలు, వికలాంగ(అంగవైకల్య) పిల్లలతో సహా, కళాశాల విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, లింగ ఆధారిత మరియు లైంగిక హింస బాధితులు మరియు నిందితులకు సేవలు అందించే పనిలో నిమగ్నమై ఉన్నటువంటి వయోజన భాగస్వాముల కోసం లింగ సమానత్వం, లైంగికత, వ్యక్తిగత సురక్షతా విద్యకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించడంలో అగ్రగామిగా నిలబడింది.

- **సపోర్ట్ మరియు రిహాబిలిటేషన్ టీమ్** లైంగిక హింసను ఎదుర్కొన్న పిల్లలకు నేర న్యాయ వ్యస్థద్వారా సహాయం అందిస్తుంది. అలాగే పోక్సో చట్టం (POCSO Act), పనిచేసే స్థలంలో జరిగే లైంగిక వేధింపులు మరియు పరిష్కార యంత్రాంగాల పై తర్ఫీదు కార్యక్రమాలను నిర్వహిస్తోంది

- **రిస్టోరేటివ్ ప్రాక్టీసెస్ టీమ్** సామాజిక సమూహాల కార్యనిర్వహణకు దోహదపడుతుంది. మరియు బాల సంరక్షణ సంస్థల సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,సలహాదారులు మరియు సామాజిక కార్యకర్తలకు పునరుద్ధరణ సంస్కృతిని నిర్మించడం, మరియు ఘర్షణలను పునరుద్ధరణ పద్ధతుల ద్వారా పరిష్కరించడం పై తర్ఫీదును ఇస్తుంది.

- **రిసెర్చ్ టీమ్** పిల్లల హక్కుల పురోగతి మరియు చట్టాలను అమలు చేయడం కోసం బాలల సంరక్షణ సమస్యలపై పరిశోధన చేస్తుంది.

---

**మార్చి 2025 వరకు ఈ విషయాలపై అవగాహన కల్పించబడిన వారి వివరాలు.**

మార్చి 2025 నాటికి, ఎన్‌ఫోల్డ్, భారత దేశంలో 60కి పైగా నగరాలూ/ గ్రామీణ ప్రాంతంలో ఉన్న 1078 పాఠశాలలు, కళాశాలలు మరియు బాల సంరక్షణ 'సంస్థల 2,57,682 మంది పిల్లలు మరియు కిశోరులకు, 90,502 మంది తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సహాయక సిబ్బందికి, 18,431 మంది పోలీసు సిబ్బంది, వైద్యులు మరియు న్యాయ వ్యవస్థకు చెందిన సిబ్బందికి, 3,272 మంది ప్రభుత్వ అధికారులు, బాల న్యాయ మండలి సభ్యులు మరియు బాల సంరక్షణ 'సంస్థల సిబ్బందికి, 15,453 మంది సామాజిక కార్యకర్తలు మరియు సలహాదారులకి అవగాహన కల్పించింది. ఇందులో ఎన్‌ఫోల్డ్ సువిధ ప్రోజెక్టు కింద వికలాంగుల కోసం నిర్వహించిన కార్యక్రమాలలో అవగాహనా కల్పించబడిన 5180 మంది వయోజనులు కూడా ఉన్నారు.

enfold

**ఎన్‌ఫోల్డ్ ప్రొయాక్టివ్ హెల్త్ ట్రస్ట్**
నెం. 42, 3వ మెయిన్,
1వ క్రాస్, దొంలూరు 2వ దశ,
బెంగళూరు – 560071, భారతదేశం
+91 99000 94251
info@enfoldindia.org